మీ ఆత్మీయులలో...స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు... విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
# 8-3-17, PITHAPURAM COLONY, VISAKHAPATNAM-530 003
Phone : 2584353, Fax : 0891 2589004

# విజయభాను


Star Facilities with Economic Price @ 1399/-
Hotel VB Grand
Centrally located with good hospitality
9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers, Pithapuram Colony, Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, శనివారం 02-03-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 148 పేజీలు : 8 వెల : 1 రూపాయి

**చిన్న పట్టణాలు అత్యున్నత ఎత్తుకు చేరుతాయి**

- ఉడాన్‌తో సాధారణ ప్రజలకు సరసమైన విమాన ప్రయాణం
- ఎక్కువ మంది ప్రజలు ఏసీ రైళ్ళ కంటే అధికంగా విమాన ప్రయాణం చేస్తున్నారు
- 2014లో గల 75 విమానాశ్రయాలు ఇపుడు 100కు చేరాయి



**అసాధ్యము ఇపుడు సుసాధ్యము**


davp 22201/13/0046/1819

## వాయుపుత్రునికి అభినందన్‌లు



వాఘా పోస్ట్: మాత ృభూమిపై అడుగుపెట్టిన అభినందన్‌కు ఘనస్వాగతం లభించింది. పోరాట యోధుడి రాకతో దేశవ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. దాయాది పాకిస్తాన్ చెరలో చిక్కుకున్న భారత వైమానిక దళం వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్‌ను భారత్‌కు అప్పగించింది. జెనీవా ఒప్పందాన్ని అనుసరించి పాక్ అధికారులు తొలుత అభినందన్‌ను అంతర్జాతీయ రెడ్ క్రాస్ కమిటీకి అప్పగించారు. వాఘా బార్డర్‌లో ఐదుగురు ఐఏఎఫ్ అధికారులు అభినందన్‌ను రిసీవ్ చేసుకున్నారు. తరువాయి 2లో..

## మాది పారదర్శక పాలన..
# అందుకే భయపడం



**తెలుగు ప్రసంగంతో ఆకట్టుకున్న మోదీ .. పురందేశ్వరి అనువాదం**
**తెలుగు సాంప్రదాయంలో మోదీకి ఘన స్వాగతం**

విశాఖపట్నం: ఉత్తరాంధ్ర అభివ ృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని ప్రధాని మోదీ అన్నారు. విశాఖ రైల్వే మైదానంలో నిర్వహించిన భాజపా ప్రజా చైతన్య సభలో ప్రధాని మాట్లాడారు. మోదీ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించారు. 'అల్లూరి సీతారామరాజు తిరిగిన ప్రాంతమిది. తెన్నేటి విశ్వనాథం లాంటి మహానాయకులు ప్రాతినిథ్యం వహించిన నగరమిది. పారిశ్రామికంగా, పర్యాటకంగా దేశాభివ ృద్ధిలో విశాఖది ప్రధాన పాత్ర' అంటూ మోదీ తన ప్రసంగాన్ని మొదలుపెట్టారు.

***దశాబ్దాల కలను సాకారం చేశాం***

కోట్ల మంది యువత ఆకాంక్షలు నెరవేర్చే నగరం విశాఖ అని మోదీ అన్నారు. దశాబ్దాలనాటి విశాఖ రైల్వే జోన్ కలను సాకారం చేశామని చెప్పారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ బాగా అభివ ృద్ధి చెందుతుందని.. దీంతో ఈ ప్రాంతం ఎంతో ప్రగతి సాధిస్తుందన్నారు. విశాఖ నగరాన్ని చూసి తన మనసు పులకిస్తోందని ప్రధాని చెప్పారు. సింహాచలం నారసింహుడి ఆశీస్సులు మీకు ఉన్నాయని ప్రజలను ఉద్దేశించి అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను మరింత విస్తరిస్తున్నామని.. అనేక కార్యక్రమాల ద్వారా నగరాన్ని స్మార్ట్ సిటీగా మారుస్తున్నామని మోదీ వివరించారు. ఐఐఎం, పెట్రోలియం కాంప్లెక్స్, లాజిస్టిక్స్ హబ్ తీసుకొచ్చామన్నారు. విశాఖ రిఫైనరీ ఆధునీకీకరణ పనులు చేపట్టామని ఆయన చెప్పారు.

***ప్రతిసారీ యూటర్న్ తీసుకుంటున్నారు***

కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉంటే అవినీతి నేతల ఆటలు సాగవని మోదీ అన్నారు. తమదంతా పారదర్శక పాలన అని.. అందుకే తాము ఎవరికీ భయపడబోమని చెప్పారు. "ఇక్కడి తరువాయి 2లో..



**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిరంతర సహకారం**

విభజన చట్టంలో అన్ని అంశాలను పదేళ్ళలోపు పరిశీలించాలని పేర్కొన్నప్పటికీ, నాలుగున్నరేళ్ళలో రికార్డు స్థాయిలో విద్యాసంస్థలు, జాతీయ ప్రాజెక్టులు, మౌలిక వసతులు, రవాణా సౌకర్యాలతో సహా మరెన్నో అభివృద్ధి ప్రాజెక్టులు మంజూరు. కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక సహకారంతో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి చేయూత.

**పోలవరం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటన, త్వరితగతిన నిధుల మంజూరు**
**సౌత్ కోస్ట్ రైల్వే జోన్ - విశాఖపట్నం కేంద్రంగా ప్రత్యేక రైల్వేజోన్**

**అభివృద్ధి :**
- రాజధాని అభివృద్ధికి 2500 కోట్లు
- అమరావతికి హెరిటేజ్ నగర హోదా
- 14వ ఆర్థిక సంఘం చెప్పిన ప్రకారం రెవెన్యూ లోటు భర్తీ కోసం 22,170 కోట్ల కేటాయింపు
- హడ్కో ద్వారా అమరావతికి 7,500 కోట్లు, 1000 కోట్లతో నెల్లూరులో భూగర్భ డ్రైనేజి
- 4 స్మార్ట్ సిటీలు - విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, అమరావతి
- ప్రధానమంత్రి అవాస యోజన అర్బన్ కింద 19 వేల కోట్లతో 12 లక్షల 42 వేల ఇళ్ళ మంజూరు
- కడప స్టీల్ ప్లాంట్‌కు మౌఖిక సంసిద్ధత
- మెడ్ టెక్ పార్క్ - విశాఖపట్నం
- భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ - నైట్ విజన్ ఆప్టిక్ డివైజెస్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ - నిమ్మకూరు, కృష్ణాజిల్లా.
- భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ - మిసైల్ సిస్టమ్‌ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ - అనంతపురం జిల్లా.
- తుదిదశలో 3 రక్షణ సంస్థలు (మిసైల్ టెస్టింగ్ ఫెసిలిటీ, నాగాయలంక, నేవల్ ఆల్టర్నేట్ బేస్ - విశాఖపట్నం, నావల్ ఎయిర్ స్టేసన్ - బొబ్బిలి)
- మల్టిమోడల్ లాజిస్టిక్స్ పార్క్ (కంటైనర్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా) - కాకినాడ పోర్ట్
- 6830మెగావాట్ల నెల్లూరు విద్యుత్ కేంద్రం, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ కేంద్రం - అనంతపురం 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ కేంద్రం - కర్నూలు
- ప్రత్యేక దూరదర్శన్, ప్రత్యేక ఆల్ ఇండియా రేడియో, రీజనల్ పాస్‌పోర్టు కేంద్రాలు
- స్పైసెస్ పార్కు - గుంటూరు
- కాకినాడ ఫుడ్ పార్క్
- 3 గ్రీన్ ఫీల్డ్స్ ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ జోన్స్ 20 వేల కోట్ల పెట్టుబడులతో - చిత్తూరు జిల్లాలో
- సెంటర్ ఫర్ ఎలక్ట్రోమాగ్నెటిక్ ఎన్విరాన్‌మెంట్ ఎఫెక్ట్స్ (సమీర్) - విశాఖపట్నం.
- ఐటి ఇంక్యుబేషన్ సెంటర్, ఎస్.టి.పి.ఐ. ఉడా, విశాఖపట్నం.
- 300 పడకల సూపర్ స్పెషాలిటీ ఇఎస్ఐసి హాస్పిటల్ - విశాఖపట్నం.
- దుగ్గరాజ పట్నం ప్రత్యామ్నాయంగా మరో పోర్టు ప్రతిపాదనకు ఆమోదం.
- గ్రామీణ ఉపాధి పథకం (MGNREGA) క్రింద 21,113 కోట్ల నిధులు
- కృష్ణపట్నం ఇంటర్నేషనల్ లెదర్ కాంప్లెక్స్ (కె.పి.ఐ.ఎల్.సి) - నెల్లూరు.
- ప్రకాశం మరియు చిత్తూరు జిల్లాలలో 2 నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ మాన్యుఫాక్చరింగ్ జోన్‌ల మంజూరు

**జాతీయస్థాయి ఉన్నత సంస్థలు :**
- ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎమ్) - విశాఖపట్నం
- ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) - తిరుపతి
- ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ - చిత్తూరు
- నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్.ఐ.టి) - తాడేపల్లిగూడెం
- ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ మరియు మాన్యుఫాక్చరింగ్ (ఐఐఐటిడిఎం) - కర్నూల్
- సెంట్రల్ యూనివర్సిటీ - అనంతపురం
- ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ - తిరుపతి
- వ్యవసాయ విశ్వవిద్యాలయం - గుంటూరు
- ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (ఐఐపిఇ) - విశాఖపట్నం
- ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఎఐఐఎమ్ఎస్) - గుంటూరు
- గిరిజన విశ్వవిద్యాలయం - విజయనగరం
- నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ - కృష్ణాజిల్లా
- నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఎక్సైజ్ మరియు నార్కోటిక్స్ (ఎన్ఏసిఇఎన్) - అనంతపురం
- నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఎన్ఐఓటి) - నెల్లూరు
- నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) - నెల్లూరు
- ఎం.ఎస్.ఎం.ఇ. టెక్నాలజీ సెంటర్ - విశాఖపట్నం
- నేషనల్ కామధేను బ్రీడింగ్ సెంటర్ - నెల్లూరు
- సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (సిఐపిఇటి) - విజయవాడ
- స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ - విజయవాడ
- ఇండియన్ కలనరీ ఇనిస్టిట్యూట్ (పాకశాస్త్ర ప్రావీణ్య కళాశాల) - తిరుపతి
- ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హోటల్ మేనేజ్‌మెంట్ - నెల్లూరు
- ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ - కాకినాడ
- ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ (ఐఐపి) - కాకినాడ

**మౌలిక వసతులు :**
- సాగరమాల కింద 1లక్ష 64 వేల కోట్లతో 108 ప్రాజెక్టులు, జాతీయ రహదారి నిర్మాణం
- భారతమాల కింద 44 వేల కోట్లతో 2,520 కి.మీ. రహదారుల నిర్మాణం
- 1,25,000 కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం
- లక్ష కోట్లకు పైగా వ్యయంతో 9 పారిశ్రామిక క్లస్టర్స్ (ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, సిమెంట్, పవర్, పెట్రో కెమికల్, ఎపెరల్ క్లస్టర్స్)
- 2,892 కి.మీ. జల రవాణా (బకింగ్ హామ్, క్రిష్ణా, గోదావరి నదుల మార్గం)
- పెట్రోలియం మరియు సహజవాయు రంగంలో 1 లక్ష 40 వేల కోట్ల పెట్టుబడి (గ్రీన్ ఫీల్డ్ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ -కాకినాడ, ఓ.ఎన్.జి.సి. కృష్ణా గోదావరి బేసిన్‌లో సహజవాయు కంపెనీల పెట్టుబడులు, హిందూస్థాన్ పెట్రోలియం లిమిటెడ్ - విశాఖపట్నం రిఫైనరీ ఆధునీకరణ)
- భోగాపురం, నెల్లూరు, కర్నూలులో నూతన విమానాశ్రయాలు
- విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా అభివృద్ధి
- కడప, రాజమండ్రి విమానాశ్రయాల రన్ వే విస్తరణ
- 50 వేల కోట్ల విలువ గల రైల్వే ప్రాజెక్టుల మంజూరు మరియు అభివృద్ధి పనులు (విజయవాడ-గుంటూరు, నడికుడి-శ్రీకాళహస్తి, ఓబులవారిపల్లె - కృష్ణపట్నం, నంద్యాల -ఎర్రగుంట్ల, గుంటూరు-గుంతకల్లు రైల్వే లైన్ డబులింగ్ మరియు రైల్వేస్టేషన్ల ఆధునీకరణ)
- 4,211 కోట్లతో విశాఖ-చెన్నై పారిశ్రామిక నడవ మరియు కృష్ణపట్నం -బెంగుళూరు పారిశ్రామిక నడవ మంజూరు.
- కరెంటులోటు ఉన్న రాష్ట్రాన్ని పవర్ ఫర్ ఆల్, ఉదయ్ స్కీముల ద్వారా కరెంట్ మిగులు రాష్ట్రంగా అభివృద్ధి

davp 22201/13/0180/1819

బడ్జెట్‌లో లభించే నిధులు కాకుండా వివిధ పథకాల కింద ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్యాకేజీ కింద 3 లక్షల 20 వేల కోట్లు నిధులు మంజూరు.

- రైతులకు ఎకరానికి రూ. 6,000/-ల వార్షిక ఆర్థిక సహకారం...
- ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10% రిజర్వేషన్ సౌకర్యం...
- రూ. 5 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు...
- అసంఘటిత రంగ కార్మికులకు రూ. 3 వేలు నెలవారీ ఫించను...

భారత ప్రభుత్వం

# నేడు భరోసా యాత్ర...బహిరంగ సభ

## డీసీసీ అధ్యక్షులు యడ్ల ఆదిరాజు



విజయనగరం: ప్రత్యేక హెూదా సాధించేం దుకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'ప్రత్యేక హెూదా భరోసా యాత్ర' ఈనెల 2వ తేదీ విజయనగరం చేరుకుంటుందని జిల్లా కాగ్రెస్ పార్టీ అధ్యక్షులు యడ్ల ఆదిరాజు తెలిపారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల తిరుపతి, కర్నూల్, గుంటూరు సభల్లో రాహూల్ గాంధి ఇచ్చిన హామీ మేరకు కృతనిశ్చయంతో పార్టీ భరోసాయాత్ర చేపట్టిందని రాహూల్ ప్రధాన మంత్రి గా గద్దె ఎక్కుతారని మొదటి సంతకం ప్రత్యేహెూదా అంశంపై పెడతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పిసిసి అధ్యక్షులు డా.ఎన్ రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో బస్సు యాత్ర జరుగుతున్నాదని ఈ యాత్ర మార్చి 2న విజయనగరం చేరుకుంటుందని అన్నారు. ఈ మేరకు పట్టణంలో వి.ట.ఇఅగ్రహారం, వై.జంక్షన్ నుంచి స్కూటర్ ర్యాలీ చేపడుతున్నామని మయూరి జంక్షన్, రైల్వే స్టేషన్, ఎం.జి రోడ్ మీదుగా కోట జంక్షన్ చేరుకుంటామని తెలిపారు. అనంతరం కోట వద్ద ఉదయం 10 గంటకు భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నా మన్నారు.

దీనిలో రఘువీరారెడ్డితో పాటు ఉమెన్ చందీ, మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి, కనుమూరి బాపిరాజు, డాక్టర్ కె.వి.పి.రామ చంద్రరావు,పల్లంరాజు, పనబాక లక్ష్మి, జె.డి. శీలం, సైలజానాధ్ తదితరులు పాల్గొం టారని తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో పుంకరి సతీష్‌కుమార్, డోల శ్రీనివాస్, సనపలేటి శ్రీనివాస్, బొంగభానుమూర్తి మహంతి అప్పల నాయుడు పాల్గొన్నారు.

# సబ్బవరంలో మోడీ గోబ్యాక్ టీడీపీ నేతలు

## 3వ రోజు నిరసనలు



సబ్బవరం : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా, విశాఖ రైల్వేజోన్ విభజన చట్టంలోని హామీలను, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దాలను తక్షణం నెరవేర్చాలని ఆంధ్రా రాష్ట్రానికి అన్ని విధాలా కక్ష సాధిస్తున్న దేశ ప్రధాని నరేంద్రమోడీ విశాఖ రాకను వ్యతిరేకిస్తూ సబ్బవరం ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద శుక్రవారం మండల టీడీపీ సమన్వయ కమిటీ నేతలు, నాయకులు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెం దుర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ బండారు అప్పలనాయుడు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు అని అన్నారు. రాష్ట్రానికి కేంద్రం ఏమిచ్చిందో చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిడతాడ మహలక్ష్మి నాయుడు, కొటాన అప్పారావు, బొండా సత్యా రావు, శరగడం శంకరరావు, గండి దేముడు, కె శ్రీనువాసరావు, ఎ పోతురాజు, పల్లా తాతారావు, రేషిపూడి రమణ, మడ్డు సూర్యనారాయణ, పోతల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# 80వ రోజుకు చేరిన రిలే దీక్షలు



అనకాపల్లి : టి. వెంకుపాలెం గ్రామ పరిధి లోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారం నాటికి 80 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జన సైనికులు పలువురు మాట్లాడుతూ ప్రభు త్వం రైతుల విషయంలో ఇలా వ్యవహరించడం తగదన్నారు. ఇన్ని రోజుల పాటు రైతులను ఇబ్బంది పెడుతూ, ఇలా ఉద్యమం పట్టకుండా వ్యవహరించడం సరికాదన్నారు. వ్యవసాయానికి పెట్టింది పేరైన అనకాపల్లిలో ఈ రోజు రైతాంగం తెలుగు దేశం ప్రభుత్వం కారణంగా రోడ్డున పడిందన్నారు. అయితే రైతులకు న్యాయం జరిగే వరకూ సీతారాం ఆధ్వర్యంలో తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, దాడి పరదేశి నాయుడు,,కాండ్రేగుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్,పైడిరాజు, మల్ల రాజా, కోరుకొండ సురేష్ ,జగదీష్, రాజేష్, ఊరుకుటి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలోనే తాళ్ళవలస ఎంపీటీసీ



భీమునిపట్నం : భీమిలి మండలం తాళ్ళ వలస ఎంపీటీసీ సభ్యురాలు కాకర లక్ష్మి మరియు భీమిలి డివిజన్ నాయకులు సిద్ధార్థ వర్మ లు ఇటీవల పార్టీ మారినట్లు పత్రికల్లో వచ్చిన వార్తల పై స్పందిస్తూ వారి ప్రాణాలు ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతామని స్పష్టం చేశారని. భీమిలి నియోజకవర్గ ఇన్ చార్జ్ చిక్కాల.విజయ్ బాబు సమక్షంలో పార్టీ కండువా వేసుకుని వారు చెప్పారు. ఈ సందర్భంగా విజబాబు మాట్లా డుతూ టిడిపి నాయుకులను మాట్లాడదామని పిలిచి బలవంతంగా వై.సి.పి.కండువాలు వేస్తున్నారని అన్నారు భీమిలి నియోజకవర్గం టి డి పి కంచుకోట అని ఎవరు ఎన్ని కుట్రలు చేసిన భీమిలిలో టిడిపి జెండా ఎగుర వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి మండల పార్టీ అధ్యక్షులు డిఏఎన్ రాజు, డిఎల్ డీఏ చైర్మన్ గాడు వెంకటప్పడు, వైస్ ఎంపీపీ గరికిన పరశురామ్ , భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు , కార్యదర్శి గొలగాని నరేంద్ర మరియు మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డు గుండెపోటుతో మృతి



పరవాడ: జవహర్ లాల్ నెహూ పార్మసిటీలో వున్న లైఫ్ సెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో సెక్యూరిటీ గార్డుగా విదులు నిర్వహిస్తున్న వ్యక్తి గుండెపోటుతో మరణించిన సంఘటన శు క్రవారము ఉదయిం చోటుచేసికుంది. పరవాడపోలీసులు తెలిపిన వివ రాలు మునగపాకగ్రామానికి చెందిన కె.చంద్రశేఖర్ 55సంవత్స రాలు ఈయన వన్స్ లైఫ్ సైన్స్ పరిశ్రమలో కాంట్రాక్టు సెక్యూరిటిగి విధులు నిర్వహిస్తున్నారు.ఈమేరకు గురువారము రాత్రి సి షిఫ్టు నిమిత్తము విదులుకు వచ్చిన చంద్రశేఖర్ కు తెల్లవారుజామున గుండె నొప్పి రావడముతో కంపెనీదగ్గరనుండి ఇంటికి వెళ్ళటానికి బయలుదేరాడు.కంపెనీ నుండి బయటికివెళ్ళే మార్గమద్యలో చాతినొప్పి ఎక్కువ అవ్వటముతో అక్కడికిఅక్కడే మరణించారు. ఈవిషయం తెలిసికున్న పరవాడసర్కిల్ ఇన్స్ పైక్టర్ పి.పైడిపు నాయుడు సంఘటన స్థలానికి చేరుకొనిమ ృతి చెందడానికి గల కారణాలును అడిగి తెలుసుకున్నారు. కుటుంబపెద్దదిక్కును కోల్పోడంతో కుటుంబసభ్యులు అందరూ కన్నీరు మున్నీరుగా విలపించారు. అలాగేమ ృతునికుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు కుటుంబసభ్యులుతో చర్చలు జరిపారు.ఈచర్చలు ఫలించిమృతుని కుటుంబానికి యాజమాన్యం సహాయసహ కారులు అందించింది. ఈకేసును నమోదు చేసి పరవాడపోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.మ ృతిదేహన్ని పోస్టుమార్టం నిమిత్తము ఎన్టీఅర్ హస్పటల్ కుతరిలించారు.

# ఏప్రిల్ 3 నుంచి 6వరకు

## శ్రీశ్రీశ్రీ నూకాలమ్మతల్లి మహెూత్సవాలు

భీమునిపట్నం : భీమిలి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మతల్లి మహెూత్సవాలు ఏప్రిల్ 3వ తేదీ నుండి 6వతేదీ వరకు నిర్వ హించనున్నట్లు వంశపారంపర్యం ఆలయ పూజారి చౌదరి సత్యరాజు తెలిపారు. ఏప్రిల్ 3వ తేదీన తొలేళ్ళ ఉత్సవం, 4న కొత్త అమావాస్య, 5న పాపమ్మ పండుగ 6న ఉగాది, (దుడ్డి అచ్చమ్మ పండుగ) జరుగునని ఆలయపూజారి చౌదరి సత్యరాజు తెలిపారు.

# మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలతో టీడీపీ నేతలు ర్యాలీ



భీమునిపట్నం : స్థానిక గంటా క్యాంపు కార్యాలయం నుండి గంటస్తంభం వరకూ శుక్రవారం టిడిపి నాయుకులు వెరీడీ గో బ్యాక్ అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భీమిలి నియోజకవర్గ ఇన్ చార్జ్ విజయ్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కి చేసిన అన్యాయనికి ప్రత్యక హెూదా ఇవ్వకుండా తెలుగువారిని మోసం చేసి నిదులు ఇవ్వకుండా అన్నివిదాలుగా అబివ ృద్ధికి ఆటంకాలు స ృష్టిస్తున్న ప్రదాని మోడికి మాట్లాడే హక్కు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు, భీమిలి మండల పార్టీ అధ్యక్షులు డిఏఎన్ రాజు పద్మనాభం మండల పార్టీ అధ్యక్షుడు కాళ్ల నగేష్ గారు, జడ్పీటీసీ అప్పారావు గారు, సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు గారు, యం.పి.పి యరబాల.క్రిష్ణవేణి అనిల్ ప్రసాద్ , జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి , గరికిన పరశురామ్ , నాయకులు గాడు సన్యాసినాయుడు, పాశి నర్సింగరావు, చిలకా నర్సింగరావు, కాసరపు నాగరాజు మరియు మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే టౌన్‌ప్లానింగ్ ఓపెన్ ఫోరం



విజయనగరం : పట్టణ ప్రణాళికా విభాగంనందలి సమస్యలపై అవగాహన, సత్వర పరిష్కారం కోసం ప్రతీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు టౌన్‌ప్లానింగ్ ఓపెన్ ఫోరంను నిర్వహిస్తున్నామని, దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ అన్నారు. శు క్రవారం పురపాలక కార్యాలయంలో టౌన్‌ప్లానింగ్ ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ సందర్భంగా బిపిఎస్, ఆన్‌లైన్ ద్వారా ప్లాన్స్ తదితర అంశాలపై ఆర్జీదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్.ఎస్.వర్మ మాట్లాడుతూ విజయనగరం పురపాలక పరిధిలో ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఆన్‌లైన్ ద్వారా బిపిఎస్ దరఖాస్తులు చేసుకుంటే డాక్యుమెంట్లను పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఫీజులను ఆన్‌లైన్ ద్వారా చెల్లించిన వారికి బిపిఎస్ క్రింద అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరిస్తామన్నారు. లైసెన్సడ్ సర్వేయర్లు, ఇంజనీర్లు తమవంతు సహకారం అందిం చాలని కోరారు. ఆర్జీదారులను చైతన్యపరచి ఈ పథకం ద్వారా అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించేందుకు తోడ్పాడాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎసిపి కె.హరిదాసు, టిపిఓలు టి.కనకా రావు, ఎస్.ఎఫ్.రెహ్మాన్, ఎల్‌టిపిలు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## వాయు పుత్రునికి అభినందన్‌లు

కాసేపట్లో ఐఏఎఫ్ అధికారులు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నారు. మరి కాసేపట్లో అభినందన్‌ను అప్పగించినట్లు భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించనుంది. అభినందన్‌ను ఈ రోజు విడుదల చేయనున్నట్టు పాక్ ప్రకటించిన నేపథ్యంలో ఆయన రాక కోసం దేశ ప్రజలందరు ఎంతగానో ఎదురు చూశారు. దీంతో వాఘా సరిహద్దు వద్ద ఉద్విగ్న పరిస్థితి నెలకొంది. జైహింద్, భారత్‌మాతాకి జై, జయహెూ అభినందన్ నినాదాలతో ఆ ప్రాంగణమంతా సందడి నెలకొంది. మువ్వెన్నల జెండాతో వేలాది మంది ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

**యోధుడు వచ్చాడు..**

వీరుడు వచ్చాడు. యోధుడు సొంత గడ్డపై అడుగు పెట్టాడు. 48 గంటలుగా ఎదురు చూస్తున్న మహా వీరుడు తిరిగొచ్చాడు. సగర్వంగా పురిటి గడ్డపై కాలుమోపాడు. శత్రుమూకల ముందు రొమ్ము విరుచుకుని నిలబడి దేశం మీసం మెలేసిన వాయుసేన వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ శు క్రవారం సాయంత్రం వాఘా సరిహద్దు వద్ద స్వదేశంలో కాలుమోపాడు. అజాత శత్రువుగా శత్రు శిబిరం నుంచి తిరిగొచ్చిన ధైర్యశాలికి దేశం యావత్తు స్వాగతం పలికింది.

## మాది పారదర్శక పాలన..

నేతలు ప్రతిసారీ యూ టర్న్ తీసుకుంటున్నారు. ఈ నేతలు రాష్ట్రాభివ ృద్ధికి ఏం చేస్తున్నారు? అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే నన్ను తిడుతున్నారు. ఇక్కడి నేతలు ఎలాంటి వారితో కూటమి కట్టారో ప్రజలు గ్రహించాలి. పలుసార్లు మాట మార్చే నేతల వైఖరిని గమనించాలి. కూటమి కట్టిన నేతలకు ఎలాంటి అజెండా లేదు. నల్లధనం దాచుకున్న వారిపై చర్యలు తీసుకోవడమే వీరి బాధకు కారణం. దిల్లీలో బలమైన ప్రభుత్వం ఉంటేనే దేశం బాగుపడుతుంది. భావసారూప్యత లేని పార్టీలన్నీ కూటమి కట్టాయి. కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉంటేనే కఠిన నిర్ణయాలు తీసుకోవచ్చు. బలమైన ప్రభుత్వంతోనే రైతులు, జవాన్లు బాగుంటారు'' అని మోదీ అన్నారు.

# విశాఖ సభలో మోదీ చిత్రమాలిక











# నవరత్నాలతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు

**అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త మాధవి**

కొయ్యూరుః వైసిపి అధ్యక్షులు జగన్మోహనరెడ్డి ప్రకటించిన నవరత్నాలతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆ పార్టీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త గొడ్డేటి మాధవి అన్నారు. అంతాడ పంచాయతీ దేకురాలులో పర్యటించారు. అక్కడ మహిళలకు నవరత్నాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ మాట ఇస్తే దానికి కట్టుబడి ఉంటారని చెప్పారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు వందల హామీలను చంద్రబాబు విస్మరించారన్నారు. దేశానికి వెన్నుముఖగా నిలిచే రైతులను రుణమాఫీ పేరిట నిలువునా మోసం చేశారని విమర్శించారు. పసుపు కుంకుమ నిధుల పేరిట డ్వాక్రా మహిళలను మోసం చేస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడు మోసపూరిత రాజకీయాలను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిపాలనాధికారిణిగా కె.రమామణి



నర్సీపట్నంః నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారిగా కొయ్యు రమామణి శుక్రవారం ఉదయం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అందరికీ అందుబాటులో ఉంటూ పారదర్శకంగా విధి నిర్వహణ చేస్తానని ఆమె విలేకరులతో చెప్పారు. సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు. ఆమె విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయ ఇ-సెక్షన్ పర్యవేక్షకులుగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. మాకవరపాలెం తహశీల్దార్‌గా రెండేళ్ళు, కశింకోట తహశీల్దార్ రెండేళ్లు, విశాఖపట్నం వుడా తహశీల్దార్‌గా నాలుగేళ్లు నేషనల్ సేవింగ్స్ తహశీల్దార్‌గా ఒక సంవత్సరం పాటు పని చేసినట్లు తెలిపారు. 1986లో సర్వీసులో చేరిన ఆమె వివిధ స్థాయిలలో సమర్థవంతమైన పాలనను అందజేశారు. రెవెన్యూ డివిజనల్ అధికారి వి.గోవిందరావు ఆమెను అభినందించారు. రిటైర్డ్ ఏవో పి.రామునాయుడు కార్యాలయ సిబ్బంది రమామణి కి స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు

# లైంగిక వేధింపులు అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం



నర్సీపట్నంః దళితులపై దాడులను, మహిళలపై అత్యాచారాలు, పసిపిల్లలపై లైంగిక వేధింపులు అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని రెల్లి హక్కుల పోరాట సమితి రూరల్ జిల్లా అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు ఆరోపించారు. శుక్రవారం శాంతినగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దాడులకు, అత్యాచారాలకు గురవుతున్న బాధితులకు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా బాధితులను ఎఫ్ఐఆర్ కేసు కట్టిన వెంటనే ఆ కుటుంబాలను ఆర్థిక సహాయం చేసి ఆదుకోవడంలో కూడా నిర్లక్ష్యం చేసి అలసత్వం ప్రదర్శిస్తున్నారన్నారు.

అధికారుల తీరును మార్చుకొని ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధితులను ఆదుకొని బాధితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. నర్సీపట్నం నియోజకవర్గ కోకన్వీనర్ మారుడిపూడి సతీష్ మాట్లాడుతూ కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు ఇచ్చే ఆర్థిక సహాయం సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా వచ్చే ఆర్థిక సహాయాన్ని చంద్రన్న పెళ్లి కానుక మార్చడం వల్ల వివాహాలు చేసుకున్న వాళ్లు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు అత్యాచార బాధితులకు అందాల్సిన ఆర్థిక సహాయం అందక గత 2015 నుండి ఇప్పటి వరకు కూడా ఎవరికి కూడా న్యాయం జరగలేదన్నారు. వెంటనే న్యాయం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.సతీష్, బిఎస్పీ నాయకులు నాగేశ్వరరావు, గిరిజన సంఘం నాయకులు ఎస్.జగదీష్ పాల్గొన్నారు.

# ఓట్ల తొలగింపుపై ఆందోళన వద్దు

**ఆర్డీవో గోవిందరావు**



నాతవరంః ఓట్లు తొలగిస్తున్నారనే అపోహలపై ఆందోళన వద్దని నర్సీపట్నం ఆర్డీవో ఆర్.గోవిందరావు తెలిపారు. నాతవరం తహశీల్దార్ కార్యాలయాన్నిశుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ ఫారం7 పేరుతో ఓటరు జాబితాలోని పేర్లను తొలగిస్తున్నారని ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు 2600 ఓట్లు తొలగించారని, నాతవరం మండలంలో 1304 ఓట్లు తొలగింపునకు ఆన్‌లైన్ ద్వారా వచ్చాయన్నారు. దీనికి ఓటర్లు భయపడాల్సిన అవసరం లేదన్నారు. బిఎల్‌ఒలు, వీఆర్వోలు స్వయంగా ఓటరు వద్దకు వెళ్లి విచారణ చేసిన తర్వాతే తొలగింపు చేయడం జరుగుతుందని చెప్పారు. ఎవరో ఆన్‌లైన్‌లో ఓట్లు తొలగింపునకు సిఫార్సు చేస్తే ఓట్లు తొలగించడం జరగదన్న గుర్తించాలన్నారు. అన్‌లైన్‌లో ఓటర్లు తొలగింపు చేస్తున్న వారిపై చర్యలు తప్పవని చెప్పారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అనంతరం ఎలక్షన్ సూపర్‌వైజర్లతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మణప్రసాద్, బూత్ లెవెల్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# కళ్యాణపులోవ పోతుబాబు జాతరకు ఏర్పాట్లు

రావికమతంః జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఆవరణలో ఉన్న కారణంగా ప్రజాప్రతినిధులు ఎవరూ పాల్గనే అవకాశం లేనందున సంబంధిత శాఖల అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేసి కళ్యాణపులోవ పోతురాజుబాబు జాతరను ఏర్పాట్లు చేస్తున్నామని తహశీల్దార్ కె.నారాయణరావు చెప్పారు. మహాశివరాత్రి సందర్భంగా 4, 5, 6 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న పోతురాజుబాబు తిరునాళ్ల నిర్వహణ ఏర్పాట్లపై ఈ సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతరకు వేలాదిగా భక్తులు తరలిరానున్న దృష్ట్యా అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని సూచించారు. మహిళల కోసం ప్రత్యేక పది స్నానఘట్టాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆలయ ఉత్సవ కమిటీ వారే 50వేల మందికి భోజనాలు పెట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా నీటి ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నామన్నారు.

# ఎమ్మెల్యేగా కె.ఎస్.ఎన్.ఎస్.రాజు రావాలి, కావాలి

**ధృఢంగా బలపరుస్తున్న తెలుగుదేశం యంత్రాంగం**



చోడవరం : చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా కె.ఎస్.ఎన్.ఎస్.రాజు నాయకత్వాన్ని బలపరస్తూ టిడిపి కుటుంభ సభ్యులు శుక్రవారం అత్యవసరంగా సమావేశమయ్యారు. గోవాడ షుగర్స్ మాజీ ఛైర్మన్ గూనూరు మల్లునాయుడు అధ్యక్షతన టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మల్లునాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా ఎన్నడూ లేనంత అభివృద్దిని చేసిన ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజుకు మరోసారి ఎమ్మెల్యేగా తొలి జాబితాలో అవకాశం ఇవ్వాల్సిందిగా ఏకగ్రీవంగా తీర్మానించారు. ఎమ్మెల్యేగా రాజు నియోజకవర్గానికి చేసిన సేవలు గుర్తించాలన్నారు. నిస్వార్ధంగా పనిచేసిన నాయకుడ్ని ఎన్నుకుంటేనే తప్ప నియోజకవర్గం బాగుపడదన్నారు. ఇంటింటికి త్రాగునీటి కొళాయిలు, లక్ష ఎకరాలకు సాగునీరందించే ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి పథకాలు తీసుకొచ్చిన ఘనత అధికార తెలుగుదేశం పార్టీదేనని, అందుకోసం నిరంతరం శ్రమించిన వారిలో మన ఎమ్మెల్యే ముఖ్యులన్నారు. పేదలకు ఇళ్లు, ఇళ్ల స్దలాలు అందజేసిన విషయాన్ని మరువరాదన్నారు. ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే నాయకుల్లో మన ఎమ్మెల్యే ఒకరన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ బరిలో నిలిచేది ఎమ్మెల్యే రాజేనని, దానికి టిడిపి కుటుంభ సభ్యులంతా ఏకత్రాటిపై ఉండి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి చోడవరం ఎం.పి.పి. గూనూరు కొండతల్లి సత్యనారాయణ, జెడ్పీటిసి కనిశెట్టి మత్స్యరాజు, వ్యవసాయ మార్కెట్టు కమిటీ అధ్యక్షుడు మజ్జి గౌరీశంకర్రావు, వియ్యపు అప్పారావు, చోడవరం మాజీ సర్పంచ్ దొమ్మేశి అప్పలనర్సగిరి తదితరులున్నారు.

# ఎన్నికల ముందు మోసపూరిత ప్రకటన

రోలుగుంటః విశాఖకు రైల్వేజోన్ ప్రకటన ఎన్నికల స్టంటేనని టీడీపీ సీనియర్ నాయకులు గండి సింహాద్రి, మండల శాఖ అధ్యక్షులు గుములూరు చంద్రమౌళి అన్నారు.

ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కేంద్రం మోసపూరిత ప్రకటనతో ప్రజలను మోసం చేసిందన్నారు.

ఐదేళ్ల పాటు తాత్సారం చేసిన జోన్, మోదీ విశాఖ పర్యటన నేపథ్యంలో హడావుడిగా ప్రకటించడం దారుణమన్నారు.

అధిక ఆదాయం వచ్చే డివిజన్ ఇవ్వకుండా కేవలం ప్రయాణికుల ద్వారా వచ్చే ఆదాయం మాత్రమే జోన్ పరిధిలోకి తెచ్చారన్నారు.

# ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకండి

**చోడవరం సర్కిల్ సి.ఐ బుచ్చిరాజు**



చోడవరం : చెరకు క్రషింగ్ సమయాల్లో బి.ఎన్. రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించ వద్దని చోడవరం సర్కిల్ సి.ఐ బుచ్చిరాజు గోవాడ షుగర్స్ ఎం.డి., సిబ్బందిని కోరారు. గోవాడ షుగర్స్ ఎం.డి.ను, సిబ్బందిని ఫ్యాక్టరీ ఆవరణలో శుక్రవారం కలసిన సి.ఐ. వారితో రహదారి ఇబ్బందులపై కొంతసేపు చర్చించారు. రహదారిలో ఇబ్బందులు కలుగ ్కుండా తగిన జాగ్రత్తలు తీసుకో వలసిందిగా వారికి సూచించారు. అలాగే కస్పా జగన్నాథపురం కాటాలో రైతాంగం, ఫీల్డు సిబ్బంది మధ్య తలెత్తిన తగాదా విషయమై ఎం.డి.తో ఆయన మాట్లాడారు. చెరకు లోడుతో వచ్చే బళ్లు ఏర్పాట్ల విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు. విపరీతమైన చెరకు లోడుతో తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. నాలుగు లైన్ల రహదారిగా ఏర్పటయ్యే వరకు ఫ్యాక్టరీ యాజమాన్యం తగిన ఏర్పాట్లు చేసుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ ముఖ్య వ్యవసాయాధికారి ఇ.మల్లిఖార్జునరెడ్డి, రవి, తదితరులున్నారు.

# ఓటు హక్కు పై అవగహన



కంచరపాలెంః జీవీఎంసీ 40 వ వార్డు పరిధి జాకీర్ హుస్సేన్ నగర్ వద్ద ఎన్నికల ప్రత్యేక అధికారులు ఓటు హక్కు పై శుక్రవారం ఉదయం స్థానిక ప్రజలకు అవగహన కల్పించారు . కార్యక్రమంలో పాల్గున్న డెప్యూటీ ఎగ్జిక్యుటియు ఇంజనీర్ (ఎన్నికల సెక్టార్ అదికారి )ఆర్ .గణపతి రావు ఈవిఎం యంత్రాల పనితీరు ఈవిఎం యంత్రం పై ఓటు ఏ విధంగా నమోదు చేయాలన్న విషయంపై నేరుగా ఈవిఎం యంత్రం పై తర్ఫీదునిచ్చారు. ఆంధ్ర యునివర్సిటీ ప్రొఫిసర్ ( ఈవీఎం ట్రైనర్ ) శివపార్వతి వార్డు బిల్ కలెక్టర్ కే .మోహనరావు కోలని వాసులు పాల్గున్నారు .

# గురుకులంలో ముగిసిన జాతీయ సైన్స్ డే వేడుకలు

మధురవాడః మహా విశాఖ 4 వ వార్డ్ కొమ్మాదిలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ సైన్స్ విజ్ఞాన ప్రదర్శన శుక్రవారం ముగిసాయి, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రూపవతి మాట్లాడుతూ జాతీయ సైన్స్ డే ప్రత్యేకతలను విద్యార్థులకు వివరించారు,91 సంవత్సరాల క్రితం భౌతిక శాస్త్ర పితామహుడు సర్. సి.వి.రామన్ 1928లో కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ద్వారా ఆయనకు 1930లో నోబెల్ బహుమతి లభించిందని అందుకు నిదర్శనంగా ప్రతియేటా ఈ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకొంటామని తెలిపారు, అనంతరం విజ్ఞాన ప్రదర్శనలో విద్యార్థులు తయారు చేసిన వివిధ నమూనాలను తిలకించి అభినందించారు, ఈ ముగింపు కార్యక్రంలో సైన్స్ అధ్యాపకులు టి.రాంబాబు, పి.ఎస్.ఎన్.మూర్తి, ఎస్.ఎస్.ఎన్.మూర్తి , ఉపాధ్యాయాలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిషాని తొలగింపులో ఉద్రిక్తత



కంచరపాలెంః జీవీఎంసీ 40 వ వార్డు పరిది మర్రిపాలెం రేల్వే క్వాటర్స్ సమీపంలో స్థానిక ముస్లిం లు ఏర్పాటు చేసుకున్న హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ నిషాని తొలగింపులో ఉద్రిక్తత చోటు చేసుకుంది . నిషాని తొలగించేందుకు శుక్రవారం ఉదయం ఆప్రాంతానికి చేరుకున్న రైల్వే అధికారులను స్థానికులు అడ్డుకున్నారు . ఈమేరకు నిషాని ఏర్పాటు చేసిన స్థలం రేల్వే కి చెందినదని ఈప్రాంతంలో నిషాని ఏర్పాటు చేయడంపై పిర్యాదు రావడంతో తొలగింపు చర్యలు చేపడతామని రేల్వే అదికారులు చెప్పడంతో స్థానికులు అడ్డుకున్నారు. ఈ ప్రాంతంలో రాత్రి సమయంలో కొంతమంది యువకులు మధ్యం సేవించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అందుకే ఈ ప్రాంతంలో ప్రవక్త నిషాని ఏర్పాటు చేశామని రేల్వే అదికారులకు స్థానికులు వివరించారు . అయితే అర్ .పి .ఎఫ్ సిబ్బందితో తొలగింపు చేపడతామని అదికారులు అక్కడినుండి వెళ్లిపోయారు .

# సీఎం మోసాలను ఎండగట్టేందుకే పాదయాత్ర చేపడుతున్నా

- నవరత్నాలతోనే రాష్ట్ర ప్రజలకు మేలు
- జగనన్న రావాలి.. సీఎం కావాలి..
- ఉత్తర నియోజకవర్గంలో వైసీపీ సమన్వయ కర్త కెకె రాజు పాదయాత్ర
- ఘన స్వాగతం పలికిన ముస్లిం సోదరులు



విశాఖపట్నంః ఉత్తర నియోజకవర్గం పరిధి పలు వార్డుల్లో వైసీపీ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కెకె రాజు పాదయాత్ర నిర్వహించారు . ఈమేరకు శుక్రవారం ఉదయం జీవీఎంసీ 40 వ వార్డు పరిది మర్రిపాలెం పరిశర ప్రాంతల్లో పాదయాత్ర నిర్వహించిన ఆయనకు స్థానిక ముస్లిం లు ఘన స్వాగతం పలికారు. ఈసందర్బంగా ఆయన మాట్లడుతూ నియోజకవర్గ సమస్యలను తెలుసుకునేందుకే ఉత్తర నియోజకవర్గం పరిది వార్డుల వారిగా పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు .

గడిచిన నాలుగేళ్ల పాలనలో చంద్రబాబు చేసిన మోసాలను ఎండగట్టేందుకు ప్రతి కార్యకర్త రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసి రాష్ట్ర అభ్యున్నతికి పాటుపడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు .అదేవిధంగా రావాలి జగన్ కావాలి జగన్ నినాదంతో పార్టీ అధినేత రూపొందించిన నవరత్నాల పథకాలపై గడప గడపకు వెళ్లి నవరత్నాల పథకాల విశిష్టతను ప్రజలకు వివరించారు . పాదయాత్రలో పాల్గున్న వైసీపీ నగర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయ ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అధికార తెలుగుదేశం పార్టీ భ్రష్టు పట్టించిందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలపై ఆంధ్ర ప్రజలు ఆగ్రహంతో రగిలిపోతున్నారన్నారు. ఒక పార్టీ ఆంధ్రప్రదేశ్‌ను రెండుగా విభజిస్తే, మరో పార్టీ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని విమర్శించారు.

**కాంగ్రెస్ పార్టీ కాళ్లమీద పడుతున్న టీడీపీ..**

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌ను అయన ప్రస్తావిస్తూ ఏపీలో తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని అవమానించిన కాంగ్రెస్ పార్టీ కాళ్లమీద టీడీపీ పడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దివంగత ఎన్టీఆర్ టీడీపీని నెలకొల్పితే.. ఇప్పుడదే కాంగ్రెస్ పార్టీతో తెలుగుదేశం జతకట్టిందని దుయ్యబట్టారు. “కాంగ్రెస్, టీడీపీలపై ఆంధ్ర ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. ఒకరు రాష్ట్రాన్ని విడదీస్తే, మరొకరు భ్రష్టుపట్టించారు. వీరికి కుటుంబం సంక్షేమం తప్ప ప్రజా సంక్షేమం పట్టదు.

ఆంధ్ర ప్రజలు బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు” అని పేర్కొన్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 130 కోట్ల మంది భారతీయుల అభివ ృద్ధికి సమాన క ృషి చేసిందని, అభివ ృద్ధిని కాంక్షించే ప్రజలు ఎల్లప్పుడూ వైసీపీ వైపే ఉంటారని, ఈ క్రమంలో ఏ పి లో ప్రజలు తమ పార్టీని ఆదరిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.పాదయాత్ర కార్యక్రమానికి ముందు సర్వమత ప్రార్థనలు చేపట్టారు .అలాగే దశాబ్దాల విశాఖ రైల్వేజోను బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ మనకు ప్రకటించడం ఈ శుభసూచకమని అన్నారు . అంతకుముందు కరాస శ్రీ దుర్గాలమ్మ బంగారమ్మ ఆలయం నుండి ప్రారంభమైన పాదయాత్ర లో బాగంగా ముందుగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దివంగత నేత స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు .

అనంతరం మర్రిపాలెం ప్రాంతానికి చేరుకున్న ఆయనకు స్వాగతం పలికిన ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు .

కార్యక్రమంలో వైసీపీ నగర ప్రచార కమిటీ అద్యక్షులు బర్కత్ ఆలీ , యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ ,ఉత్తర నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు నంబాళ్ల ఈశ్వర రావు ,నగర కార్యదర్శి షేక్ బాబ్జీ , రొయ్యి వెంకటరమణ 40 వార్డు వైసీపీ అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి, బొడ్డేటి నాగు , పి బాబ్జీ, రత్నాకర్ , కే చిన్న, రాయుడు శ్రీను, రామా లక్ష్మి ,ఆది లక్ష్మి మరియు స్థానికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# విజయభాను

## సంపాదకీయం

## విఫల చర్చలు

ఉత్తరకొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్య వియత్నాంలో గురువారం అట్టహాసంగా ప్రారంభమైన శిఖరాగ్ర సమావేశం అర్థంతరంగా ముగిసింది. మధ్యా హ్నం విందు- చర్చలు, ఆ తరువాత ఒప్పందంపై సంతకాల ఉత్సవం ఉంటాయని చెప్పడంతో, ఆ చరిత్రాత్మక సన్నివేశం కోసం ప్రపంచవ్యాప్తంగా పాత్రికేయులు అక్కడికి చేరుకున్నారు. కానీ చర్చల మధ్యలోనే ట్రంప్ బయటికి వెళ్ళారు. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ తమ దేశంపై ఆంక్షలు ఎత్తివేయడంపైనే పట్టుబట్టారని తెలుస్తున్నది. మొదట ఆంక్షలు ఎత్తివేసినట్టయితేనే యాంగ్‌బ్యాన్ అణు కేంద్రాన్ని ఎత్తివేస్తామని ఆయన అన్నట్టు ట్రంప్ తెలిపారు. పైగా యాంగ్‌బ్యాన్ అణు కేంద్ర మే కాకుండా ఇతర అణ్వస్త్ర వసతులు ఉన్నాయని అవన్నీ ఎత్తివేస్తామని హామీ ఇవ్వలేదని ట్రంప్ వెల్లడించారు. చర్చలు అర్థంతరంగా ముగిసినప్పటికీ, విఫలం కాలేదని అమెరికా వర్గాలు అంటున్నాయి. చర్చలలో పురోగతి ఉన్నదని, దీని ప్రాతిపదికగా ముందుకు పోవచ్చుననే ఆశాభావం వ్యక్తమవుతున్నది. క్షిపణి కార్యక్రమాన్ని కొనసాగించబోమని కిమ్ హామీ ఇచ్చినట్టు కూడా ట్రంప్ వెల్లడించారు. ట్రంప్ తన యథాలాపంగా కిమ్‌ను ప్రశంసించడం విశేషం. ట్రంప్ ఈ సమావేశం కోసం ప్రపంచమంతా చుట్టి వచ్చారు. మరోవైపు కిమ్ కూడా వేలాది కిలోమీటర్ల దూరంలో రెండున్నర రోజుల పాటు రైలులో ప్రయాణించి చేరుకున్నారు. ఒప్పందంపై సూత్రప్రాయ అంగీకారం లేకుండానే ఇంతటి శిఖరాగ్ర సమావేశం ఏర్పాటైందా? అంగీకారం ముందే కుదిరితే, చివరిక్షణం లో విఫలం కావడానికి కారణాలు ఏమిటి అనేది ఇరుపక్షాలూ వెల్లడించడం లేదు. దశాబ్దాల కాలంగా కొరియా ద్వీపకల్పం ఉద్రిక్తంగా ఉన్నది. ట్రంప్ చొరవతోనైనా శాంతి పవనాలు వీస్తాయనే ఆశాభావం నెలకొన్నది. ట్రంప్ చర్చలకు దిగడానికి పలు కారణాలు ఉన్నాయి. ఉత్తర కొరియా తమ దాయాది అయినా దక్షిణ కొరియాతోనే గొడవలకు పరిమితం కాలేదు. ఆస్ట్రేలియా, జపాన్ దేశాలనూ బెదిరించింది. ఉత్తరకొరియా క్షిపణులు ప్రయోగాల సందర్భం గా జపాన్ భూభాగం మీదుగా దూసుకుపోయా యి. అమెరికా సంగతెట్లా ఉన్నా, సమీపంలో ఉన్న తాము ఇబ్బంది పడతామని ఆస్ట్రేలియా, జపాన్ భావించాయి. చైనాలో ఇప్పటికే విదేశీ కంపెనీలు జోరుగా వ్యాపారం చేసుకుంటున్నా యి. దక్షిణకొరియా బహుళజాతి కంపెనీలకు ఎంతోకాలంగా ప్రధాన కేంద్రంగా ఉన్నది. ఉత్తర కొరియా దిగి వస్తే స్వేచ్ఛా వ్యాపారానికి కేంద్ర బిందువు అవుతుందని అమెరికా ఆశపడుతున్న ది. అణ్వస్త్ర, క్షిపణుల నిర్మూలన తరువాత ఉత్తరకొరియా ఆర్థికంగా పుంజుకుంటుందని ట్రంప్ బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఉత్తర కొరియాతో శాంతి ఒప్పందం కుదుర్చుకుని, అణ్వస్త్ర నిర్మూలన సాధిస్తే, తమకు నోబెల్ శాంతి బహుమతి లభిస్తుందని ట్రంప్ భావిస్తున్నట్టు తెలుస్తున్నది. అయితే ఉత్తరకొరియాతో శాంతి ఒప్పం దం కుదుర్చుకోవాలంటే, ఆ ప్రాంతంలో శాంతి నెలకొల్పాలనే చిత్తశుద్ధి అవసరం. సమస్య పట్ల మరింత సమగ్ర ద ృక్పథం అవసరం. ఉత్తర కొరియాతో చర్చలలో చైనా భాగస్వా మి కాకపోయినా, అద ృశ్యశక్తిగా ప్రధాన పాత్ర వహిస్తుందనేది అమెరికాకు తెలువనిది కాదు. చైనా మద్దతే లేకుంటే, ఉత్తర కొరియా వంటి చిన్న దేశం అణ్వస్త్రాలను పోగు చేసుకోవడం, అమెరికాను తాకేంతటి క్షిపణుల ప్రయోగాలు చేయడం సాధ్యపడేది కాదు. నిజంగా అంతటి సాంకేతిక సంపత్తి, ఆర్థిక పరిపుష్టి ఉన్నాయనే అనుకున్నా, అమెరికాను ఢీకొనేంతటి సాహసం ప్రదర్శించేది కాదు. చైనా పక్కలో దక్షిణ కొరియాలో అమెరికా సైనిక స్థావరాలను నెలకొల్పింది ఉత్తరకొరియా నుంచి రక్షణ కోసమే కాదు. తాను గుంభనంగా ఉంటూ, ఉత్తర కొరి యా చేత అమెరికా ఉలిక్కిపడేలా చేసింది. తాను తెరవెనుక ఉంటూ చిన్న దేశాలతో గొడవలు సృష్టించే అమెరికా రాజనీతినే చైనా కూడా అనుసరించింది. ఖండాలకు అవతల ఉన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎంతో ప్రయాసపడి వచ్చి ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జాంగ్ ఉన్‌తో సమావేశమయ్యే పరిస్థితి కల్పించింది. చైనా చేస్తున్నది మంచిదా చెడ్డదా అనేది వేరే చర్చ. కానీ వాస్తవికతను గుర్తించకపోతే, సమస్య పరిష్కారానికి నోచుకోదు. ఏడాది పొడుగునా చైనాతో వాణిజ్య కయ్యానికి దిగి, దక్షిణ చైనా సముద్రంలో వివాదాలను రగిలిస్తూ, హిందు మహా సముద్రం మొదలుకొని, పసిఫిక్ వరకు చైనా వ్యతిరేక కూటములు కడుతూ, మరోవైపు ఉత్తర కొరియా శాంతి ఒప్పందం కుదుర్చుకుంటుందని అమెరికా ఆశించడం ఆశ్చర్యకరం. చైనా ఒత్తిళ్ళకు అమెరికా తలొగ్గాలని కాదు గానీ, కొరియా ద్వీపకల్పంలో శాంతి నెలకొల్పాలంటే మరింత విస్త ృతమైన స్థాయిలో చర్చలు - అంగీకారం అవసరం.

## ఓటర్ లిస్టులో పేర్లు తొలగించారని వైసిపి ఆందోళన



రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న వైసిపి నాయకులు

నర్సీపట్నం : ఓటరు జాబితాలో పేర్లు తొలగించడాన్ని నిరశిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త పెట్ల ఉమాశంకరగణేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నర్సీపట్నలో ఆందోళన చేశారు. అనంతరం రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి కార్యాలయం ఎదుట బైటాయించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలో ఓట్లు తొలగింపునకు అధికార పక్షంకు చెందిన కొందరు నేతలు వైసిపికి చెందిన సానుభూతి ఓటర్లను ఓటరు లిస్టుల నుండి తొలగించుటకు భారీ కుట్ర జరుగుతుందన్నారు. అందులో భాగంగానే విషపూరితమైన ఆలోచనతో ఓట్లు చేర్పించిన మా పార్టీ కన్వీనర్లు పైన, ఓట్లు తొలగించుటకు ప్రయత్నిస్తున్న వారుగా చిత్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. మా పార్టీ ప్రతిష్టను, పార్టీ నాయకుల ప్రతిష్ఠను దిగజార్చడానికి కుట్రలు పన్నుతూ కుటుల రాజకీయాలు చేస్తూ తద్వారా రాజకీయ లబ్ధి, అధికారం పొందాలని కుట్ర పన్నుతున్నారని చెప్పారు. ఓటరు జాబితా నుండి తొలగింపుకు గురి అవుతున్న వారు వైసిపికి చెందిన ఓటర్లు మాత్రమేనన్నారు. గతంలో అధికార పార్టీ ప్రోద్భలంతో వారి అనుచరులు నియోజకవర్గంలో ఓటరు తొలగింపుకు ప్రయత్నం చేస్తుండగా మా పార్టీ నాయకులు గత ఏడాది డిసెంబరు 22న మాకవరపాలెం పోలీస్‌స్టేషన్‌లో రిపోర్టు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విధంగా తప్పుడు మార్గాలు అనుసరించి అధికార పార్టీకి చెందిన కొంత మంది నాయకులు వారి యొక్క పరపతి, అనుభవంతో ఈ విధంగా నిజమైన వైసిపి ఓటర్లను జాబితా నుండి తొలగించుటకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎవరైతే ఈ విధంగా తప్పుడు పనులకు పాల్పడి, మా పార్టీ నాయకులపై తప్పుడు అభియోగాలు మోపుతున్నారో వారిని గుర్తించి, విచారించి చర్య తీసుకోవాలని, ఓటర్ల జాబితా నుండి వైసిపి సానుభూతి ఓటర్లను తొలగించకుండా, స్వేచ్ఛగా ఓటు వేసుకొనే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ రైల్వే జోన్ కంటితుడుపు ప్రకటన

భీమునిపట్నం : విశాఖ రైల్వే జోన్ ప్రకటన పేరుకు మాత్రమే ననీ ఇది కేవలం కంటితుడుపు ప్తకటన అని భీమిలి జనసేన నియోజకవర్గ నాయకులు, విశాఖ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి అలీవర్ రాయ్ అన్నారు. తగరపువలస జనసేన కార్యాలయంలో లో ఆయన మాట్లాడుతూ ఎన్నాళ్ళుగానో చేస్తున్న పోరాటాల ఫలితంగా కేంద్రం రైల్వే జోన్ ప్రకటన చేసినట్లు తెలిపారు. అయితే ఇప్పటి వరకు అధిక ఆదాయం వస్తున్న ఈ డివిజన్ ను రెండు భాగాలుగా చేసి 30% ఆదాయం వచ్చే ప్రాంతం విశాఖ లో హెడ్ క్వార్టర్ గా సౌత్ కోస్ట్ రైల్వే అని,విజయవాడ డివిజన్ తో కలిపి మిగతా 70% ఆదాయం వచ్చే ప్రాంతం రాయిగడ డివిజన్ కు ఇస్తూ ఒరిస్సా కు పెద్దపీట వేసినట్లు చెప్పారు.కొత్త వలస-కిరండోల్ ,కోరాపుట్-రాయగడ లైన్లను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదంతోనే రాయగడ డివిజన్ కు కట్టబెట్టారా అని ప్రశ్నించారు.

దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు. ఏది ఏమైన విశాఖ కు అన్యాయం జరిగిందని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్త వయస్సు బాలికందరు ఆకర్షణకు లోనవ్వరాదు

### నర్సీపట్నం ఐసిడిఎస్ సిడిపిఒ శ్రీకళ



మాట్లాడుతున్న సిడిపిఒ శ్రీకళ

గొలుగొండ : ముక్త వయస్సు బాలికలందరు ఆకర్షణకు లోనవ్వకుడా బంధువులు, స్నేహితులు,మంచి చెడు స్పర్శలకు సంబంధించి అవగాహన కలిగి ఉండాలని నర్సీపట్నం ఐసిడిఎస్ సిడిపిఒ ఎం.శ్రీకళ అన్నారు. మండలంలో శుక్రవారం గొలుగొండ కస్తూర్భా గాంధీ పాఠశాలలో కిశోర వికాసం అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శరీరంలో కౌమారదశలో వచ్చే మార్పుల పట్ల కిశోర్ బాలికలకు పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఈ వయస్సులో వ్యక్తిగత పరిశుభ్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బాలికలంతా 10 తర్వాత చదువును కొనసాగించి ఉన్నత శిఖరాలను అందుకోవాలన్నారు. సెల్‌ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. అత్యవసరం అయితే తల్లిదండ్రుల సమక్షంలో సెల్ఫోన్‌ను వినియోగించాలన్నారు. అజ్ఞాత వ్యక్తుల ప్రలోభాలకు లోనవకూడదన్నారు. ఎవరైనా తమను ప్రలోభాలకు గురి చేస్తే ఎదురుతిరగాలన్నారు. లింగ వివక్షత లేకుండా చదువులో ముందుకు సాగాలన్నారు. క్రమశిక్షణతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రమణమ్మ, పి.రత్నం, కెజిబివి ప్రత్యేకాధికారి భవానీ, సూపర్‌వైజర్ ఐ.సత్యవతి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## శ్రీపైడితల్లమ్మ ఆదాయం 27 లక్షలు



విజయనగరం : ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీశ్రీశ్రీపైడితల్లమ్మ ఆదాయం (చదురుగుడి) హుండీ లెక్కించారు. ఇ.ఓ.టి అన్నపూర్ణమ్మ ఆధ్వకర్యంలో జరిగిన ఈ లెక్కింపులో 27 లక్షల, 60 వేల 72 రూపాయలు నగదు, 26 గ్రాముల బంగారం, 296 గ్రాముల వెండి భక్తులు సమర్పించారని తెలిపారు. ఇదిలావుండగా శివాలయం వీధిలోని దత్తా లయంలో4 లక్షల, 20 వేల 838 రూపాయలు హుండీ నుండి, 2 గ్రాముల బంగారం, 938 గ్రాముల వెండి వచ్చాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్‌బోర్డు సభ్యులు బలివాడఅప్పారావు, అప్పలరాజు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కవి సమయం

### జీవితం

వర్తమానంలో జీవిస్తూ
భవిష్యత్తుకు పునాదులు వేసుకుంటూ
ఆశావహ దృక్పథంతో సాగడం ఆవశ్యం
ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు
ప్రణాళికలు, కార్యాచరణ, పట్టుదల,
క్రమశిక్షణ, ముందుచూపు అత్యావశ్యకం
మనోభావాలలో చైతన్యం
ఆలోచనలలో నూతనత్వం
ప్రవర్తనలో దివ్యత్వం
సంబంధిత రీతిలో ఆదర్శవంతమైన
నూతన నిర్ణయాల రూపకల్పన
భిన్నత్వంలో ఏకత్వం
జాతీయ సమగ్రత, సర్వజీవ సమానత్వం
ఉల్లాస, ఆనందభరితమైన జీవితం
అందరి లక్ష్యం, గమ్యం, ఆశయం

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : పుష్య; తిథి : బ॥ ఏకాదశి ప.12.38;
పూర్వాషాడ ఉ.7.41; సా.వ.4.24ల 6.08

a **మేషం** :శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువుల కొనుగోళ్ళ నిమిత్తం ధనం బాగా ఖర్చు చేస్తారు. ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది. b **వృషభం** :కుటుంబ విషయాలపై దృష్టి సారిస్తారు. మీ యత్నాలు గుంభనంగా సాగించాలి. ఇంటా ఒయటా మీ మాట చెల్లుబాటు కాగలదు. కొబ్బరి, పండ్లు, పువ్వులు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. ఓర్పుతో సర్దుకు పోవ టానికి యత్నించండి. బంధువులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు. c **మిథునం** : బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. స్థిరచరాస్తుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. కిట్టని వారు మిమ్ములను తప్పుదారి పట్టించేందుకు యత్నిస్తారు. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో చుక్కెదురవుతుంది. d **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త అవసరం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగాదాలు ఒత్తిడి తప్పవు. ఒక స్థిరాస్తి కొనుగోలుకు అడ్డంకులు తొలగిపోగలవు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. e **సింహం** : తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగుతాయి. ఉద్యోగస్థులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థునలు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాలు మీరు కోరుకున్నట్లుగానే వాయిదా పడతాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగించుకోవాలి. f **కన్య** : పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. ఎప్పటి నుంచి వాయిదా పడుతున్న పనులు పునఃప్రారంభమవుతాయి. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ రీత్యాదూర ప్రయాణాలు వాయిదా వేయాల్సి వస్తుంది. g **తుల** : కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇచ్చిపుచ్చుకొనే వ్యవహారాలు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు బరువు బాధ్యతలు అధికం కావడంతో శ్రమాధిక్యత తప్పదు. ఆలయ సందర్శనాల్లో ఇబ్బందులు తప్పవు. ఏకాంతం కోసం చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి, తగు ప్రోత్సాహం లభిస్తుంది. h **వృశ్చికం** : ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. కాంట్రాక్టర్లకు ఇప్పటి వరకు వాయిదా పడుతున్న పనులు పునః ప్రారంభం కాగలవు. మీ సమర్థత, నిజాయితీలకు ప్రభుత్వము నుంచి మంచి గుర్తిపు, రాణింపు లభిస్తుంది. i **ధనుస్సు** : వ్యాపారాల్లో ఆటుపోట్లను ధైర్యం ఎదుర్కొని లాభాల బాటలో నడిపిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తుల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు వేడుకలకు వేడుకలలో హడావుడి, చురుకుతనం అధికమవుతాయి. వైద్యులకు శస్త్ర చికిత్సల సమయంలో ఓర్పు, ఏకాగ్రత చాలా ముఖ్యం. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. j **మకరం** : దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకుంటారు. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించడం వల్ల అస్వస్థతకు లోనవుతారు. భార్యాభర్తల మధ్య అవగాహనాలోపం వల్ల సమస్యలు తలెత్తుతాయి. మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. k **కుంభం** : కొబ్బరి, పండ్లు, పూల వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. శత్రువుల సైతం ఆకట్టుకుని ముందుకు సాగుతారు. దూర ప్రయాణాల్లో వస్తువుల పట్ల మెళకువ అవసరం. రావలసిన బకాయిలు సకాలంలో అందిన ధనం ఏమాత్రం నిల్వ చేయలేరు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. k **మీనం** :దైవ పుణ్య కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిని ఇస్తాయి. రుణాలు తీర్చడానికి చేయు యత్నాలు వాయిదా పడతాయి. ముఖ్యమైన పనులు మీరే చేసుకోవడం మంచిది. రాజకీయాల్లోని వారికి శత్రువులు అధికమవుతున్నారని గమనించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది.

## ముమ్మడివరం లో జనసేన గెలుపే లక్ష్యం -పితాని బాలకృష్ణ



కాట్రేనికోన : కాట్రేనికోన మండలం లో శుక్రవారం జనసేన పార్టీ కార్యకర్తలు ఆధ్వర్యంలో జనబాట కార్యక్రమం జరిగింది.ఎమ్మెల్యే అభ్యర్థి పితాని బాలక ృష్ణ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుని మాదిరిగా అలుపెరగక శ్రమించి జనసేన పార్టీ విజయానికి క ృషి చేయాలని ముమ్మిడివరం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ పితాని బాలకృష్ణ పిలుపునిచ్చారు.శుక్రవారం కాట్రేని కోన మండలం గ్రామపంచాయితీ 1 వ వార్డు లో జనసేన పార్టీ నాయకులు మట్టపర్తి శంకరం, కముజు సర్వేషు,బీమాల సూర్యనాయుడు ,సంసాని పాండురంగారావు ,సుంకర బుజ్జి,గార్ల ఆధ్వర్యంలో జనబాట కార్యాక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనసేన పార్టీ ఎమ్మెల్య అభ్యర్థి పితాని బాలక ృష్ణగారు హాజరై జనసేన పార్టీ ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు ప్రతి ఇంటికి పార్టీ ప్రచారాన్ని తీసుకువెళ్లి పార్టీ గుర్తు, మేనిఫెస్టో వివరాలను ప్రజలకు తెలియ జేస్తున్నారు. పెద్ద సంఖ్యలో వీర మహిళలు తోడుగా జనసైనికులు ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలను కలిసి జనసేన పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నీతి నిజాయితీల తో కూడిన పాలన అందించేందుకు ముమ్మిడివరం ఎమ్మెల్యే గా పితాని బాలక ృష్ణ గారిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. గ్రామంలోని ప్రతి గడపకు పార్టీని తీసుకువెళ్లేందుకు క ృషి చేయాలన్నారు.ఈకార్యక్రమంలో, గుద్దటి జామి, పాలేపు ధర్మారావు, గూడాల నాని, గోదశి పుండరీష్, శీలం సూర్యనాయయన,మద్ధింశెట్టి పురుషోత్తం,దంగేటి మంగారావు, సంసాని పాండురంగారావు,నూకలదుర్గ ,గిడ్డ ఏడుకొండలు అంగాని నరసింహమూర్తి, పళ్ళుప్రోలు శ్రీను, బాలసాడి కాసులయ్యా, పిల్లి గోపి ,మోకా బలప్రసాద్ ,విల్ల వీర,అత్తిలి బాబురావు, శీలం సూర్య,పెయ్యిల చదుర్గ చంటిబాబు(ఆరు) అప్పాడి గనియ్య,చెల్లుబోయిన శ్రీను, పితాని రామకృష్ణ, బొక్కా అఖిల్,బొంతు కనకారావు,రంబాల చౌదరిబాబు,సలాది రాజా, ,సుబ్రహ్మణ్యం,గోలకోటి ఫణి,సుంకర పవిత్ర,మల్లాడి గోవిందు ,సంగాని నందం , కొయ్యల త్రిమూర్తులు,నిమ్మన చిన్నయ్యనాయుడు, సోమేశ్వరావు, (వీర మహిళలు ముత్యాల జయలక్ష్మి బోస్,, ఓగూరి భాగ్యశ్రీ, గిడ్డి రత్నశ్రీ ,మోకా సత్య,మట్టా సింధు, దడాల నరసమ్మ, కోటిపల్లి భారతి,కోలా నాగమణి, ప్రత్యూష,)షేరు ధర్మారావు,పెమ్మాడిగంగాద్రి, వైదాడి రాజు, బాలయోగి, కటాడి సతీష్, సింహాద్రి,శివ,, దండుప్రోలు రాజు,కాలాడి కామేశ్వరావు,సుంకర శ్రీను,పాలేపు అంజి,దూడల స్వామి,దంగేటి శ్రీను,మారెళ్లరాజేష్ పాలేపు ధనంజయ్, సత్యనారాయణ,యనమదల సత్యనారాయణ,రాంబాబు,పాలేపు రవి వర్మ,అర్దని భైరవస్వామి,కడలి సత్య నారాయణ, మల్లెపూడి రాజా, మట్టపర్తి, శ్రీను,దొమ్మేటి వెంకటేశ్వరావు,పాలేపు సత్తిరాజు, ఆకుల వెంకటేశ్వర్లు,అర్ధాడి రాజు,పిసంగి త్రిమూర్తులు,రేఖాడి వెంకటేశ్వర్లు,షేరు ప్రసాద్,కమాడి బాబి ,దొమ్మేటి ప్రసాద్,తోలేటి గోపి,శివ,లంకే పేర్రాజు,వజ్రపు శ్రీనుబాబు,బొంతు,సత్తిబాబు, పేరాబత్తుల రామక ృష్ణ,రామాయణం చక్రపాణి,,మరియు జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రూటు ఆఫీసర్లే అనుసంధాన కర్తలు

### : జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్



విజయనగరం : రూటు ఆఫీసర్లు, సెక్టోరియల్ అధికారులు బిఎల్‌ఓలకు, రిటర్రింగ్ అధికారికి అనుసంధాన కర్తగా వ్యవహరించి ఎన్నికల నిర్వహణకు తోడ్పడాలని జిల్లా కలెకటర డా.హరిజవహర్‌లాల్ అన్నారు. శుక్రవారం కలక్టరేట్‌లో రూటు అధికారుల శిక్షణా కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూటు ఆఫీసర్లు మార్గ దర్శకులని అన్నారు. పి.ఓ, పోలింగ్ సిబ్బంది ఎన్నికల విధుల పట్ల వారు చేసే పనుల పట్ల రూటు అధికారికిపూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరించే దిశగా వారికి అవగాహన అవసరమన్నారు. రూట్‌లో ఉన్న పోలింగ్ కేంద్రాలు, వాటి మౌలిక వసతులపై అవగాహన అవరమన్నారు. రూటు ఆఫీసరుకు కేటాయించిన పి.ఓ.లు, పోలింగ్ సిబ్బంది, బస్సు నెంబరు, డ్రైవర్, క్లీనర్ నెంబర్లు, పోలీస్ సెక్యూరిటీ అధికారి నెంబరు విధిగా ఉండాలన్నారు. నిర్ధేశించిన సమయం కంటే గంట ముందుగానే రావాలని అన్ని తనిఖీ చేసుకోవాలని సూచించారు. పోలింగ్ అనంతరం ఎన్నికల సామగ్రిని, సిబ్బందిని వచ్చే రూట్ నుంచే క్షేమంగా చేర్చాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో జె.సి.-2, సీతారామారావు, డిఆర&ఓ వెంకటరావు, ఈ.వి.య.ల నోడల్ అధికారి సెట్టిజ్ పి.ఇ.ఓ విజయలక్ష్మి, డి.డి. సోషల్ వెల్ఫేర్ సునీల్ రాజ్‌కుమార్, పార్వతీపురం డివిజన్ నియోజక వర్గాల రూటు అధికారులు కూడా పాల్గొన్నారు.




# ఘనంగా సైన్స్ దినోత్సవం

ఎస్.రాయవరం : మండలంలో పలు పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. మండలంలో ఎస్.రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, తిమ్మాపురం కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయం, గోకులపాడు మండల పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సైన్స్‌కి సంబంధించిన నమూనాలు తయారుచేసి ప్రదర్శించారు. గోకులపాడు పాఠశాలలో సైన్స్ నమూనాలను మండల విద్యాశాఖాధికారి ఎఎస్ఎన్ఎ.మూర్తి తిలకించి విద్యార్థులను అభినందించారు. సైన్స్ ఎంతో గొప్పదని, ప్రతి విద్యార్థి సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కర్రి గణేష్, కెజిబివి ఎస్‌వో విమలదేవి తదితరులు పాల్గొన్నారు.

## 8వ వార్షికోత్సవ మహాశివరాత్రి జాగరణ మహోత్సవం

భీమునిపట్నం : ఈనెల 4న మహాశివరాత్రి సందర్భంగా జాగరణ మహోత్సవం నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహకులు తెలిపారు. ఆరోజు రాత్రి 8గంటల నుంచి మరుసటి రోజు తెల్లవారు జాము వరకు పిల్లలకు, యువతీ యువకు లకు,మహిళలకు ఆటలు, పాటలు,క్విజ్ పోటీలు నిర్వహించ నున్నామని తెలిపారు ఆయా విభాగాలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ,ద్వితీయ, తృతీయ, కన్సలేషన్ బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఆయా ప్రాంతంలో ఉండేవారు కార్యనిర్వాహకులు సంకురు భుక్త .జోగారావు, ఎస్.రమేష్,సూర్య శంకర్రావు, ఎస్.రవి, ఎం. పైడి సూర్యనారాయణ రాజు,టి. అప్పలనరసయ్యలను సంప్రదించాలనివారు కోరారు.

## శ్రీ క్షేత్రమ్‌లో విద్యాలక్ష్మీకి ప్రత్యేక పూజలు

విజయనగరం: ప్రముఖ భారతీయ తత్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువైయున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం విద్యాలక్ష్మీకి ప్రత్యేక పూజలు గావించారు. దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీనరసింహాచార్యులు ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ విద్యాలక్ష్మీకి స్నపనము, పంచామృతాభిషేకము, అర్చన గావించారు. దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ, ప్రకాష్ పాల్గొన్నారు.

## టీ పంపిణీ చేసిన
# జనసేన సైనికులు



అనకాపల్లి : అనకాపల్లి నియోజకవర్గం కశింకోటలో జనసేన ఎన్నికల గుర్తు గాజు గ్లాసును పరిచయం చేస్తూ శుక్రవారం సాయంత్రం ప్రజలకు టీ అందిస్తూ వచ్చే ఎన్నికల్లో పార్టీకి అఖండ విజయం అందించాలని కోరారు. జనసేన నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం ఆదేశాల మేరకు కశింకోట జనసేన నాయకులు గల్లా కొండలరావు, ఉత్తాడ రామరాజు, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, పాము పైడిరాజు, మారిశెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కన్వీనర్ మరియు ఏరియా ఇన్‌ఛార్జిలతో సమావేశం

భీమునిపట్నం: భీమిలి గంటా క్యాంపు కార్యాలయములో భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల బూత్ కన్వీనర్ మరియు ఏరియా ఇన్చార్జ్ లతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.ఎల్.డి.ఎ.ఛైర్మన్ గాడు వెంకటప్పడు , గిడ్డంగుల డైరెక్టర్ మణి శంకర్ నాయుడు, ఎ.యం.సి. ఛైర్మన్ కోరాడ.నాగభూషణం,మండల పార్టీ అధ్యక్షులు డి.ఎ.యన్.రాజు, బి.ఆర్.బి. నాయుడు,కాళ్ళ నగేష్ కుమార్,జెడ్పీటీసీ లు సరగడ అప్పారావు, దామోదరరావు,భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## గాజు గ్లాసు గుర్తును పరిచయం చేస్తున్న జనసైనికులు

అనకాపల్లి : అనకాపల్లి నియోజకవర్గం కశింకోటలో జనసేన ఎన్నికల గుర్తు గాజు గ్లాసును పరిచయం చేస్తూ ప్రజలకు టీ అందిస్తూ వచ్చే ఎన్నికల్లో పార్టీకి అఖండ విజయం అందించాలని కోరారు. జనసేన నియోజకవర్గ నాయ కులు కొణతాల సీతారాం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గల్లా కొండలరావు, ఉత్తాడ రామరాజు, షేక్ ఉమర్, దాడి బుజ్జి, పాము పైడిరాజు, మారిశెట్టి శ్రీను, తదితరులు తెలిపారు.

# ప్రజలు శాంతియుతంగా ఉండాలంటే పోలీసులకు త్యాగాలు తప్పవు
## జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



విజయనగరం: సుదీర్ఘ కాలం పోలీసుశాఖలో బాధ్యతాయుతంగా ఎంతో క్రమశిక్షణతో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన ట్రాఫిక్ ఎస్ఐ తాడంగి సింహాచలం, సిసిఎస్ ఎఎస్ఐలు కోరాడ ప్రకాష్‌రావు, కమ్యునికేషన్ ఎఎస్ఐజి.వి. సత్యన్నారాయణ, ఆఫీసు సూపరింటెండెంట్ బి. సూర్యారావు, ఎఆర్‌హెచ్‌సిలు ఆకుల శంకరరావు, తుంపల్లి శంకరరావు మరియు హెూంగార్డులు మహ్మద్ గౌస్, బాసిన కృష్ణలకు జిల్లా పోలీసుశాఖ తరుపున వారి సేవలను గుర్తిస్తూ జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఈ "ఆత్మీయ వీడ్కోలు" కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - పోలీసుశాఖకు 35 నుండి 42 సం॥లు ఎంతో క్రమశిక్షణతో విశిష్టమైన సేవలందించి, పోలీసు ఉద్యోగుల వృత్తి పట్ల వారి నిబద్ధతను కొనియాడారు. సమాజం శాంతియుతంగా ఉండాలంటే పోలీసు ఉద్యోగులు త్యాగాలు చేయక తప్పదన్నారు. పోలీసులు 24 గం॥లు విధులు నిర్వహిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో కాలాతీతంగా నిరంతరం పనిచేస్తుంటారన్నారు. ఇటువంటి సమయంలో వారి కుటుంబ బాధ్యతలను వారి భార్యలు చేపట్టి, పోలీసు కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్నారు. నిరంతరం సమస్యలతోను, ఒత్తిడితోను, ఎటువంటి క్రమశిక్షణా చర్యలు లేకుండా తమ సర్వీసులను ముగించడం అందరికీ సాధ్యం కాదన్నారు. విధులతో నిరంతరం శ్రమించి, ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసు ఉద్యోగుల సేవలను ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. కేవలం విధుల నుండి మాత్రమే విరమణ చేస్తున్నారు, సమాజం నుండి కాదని గ్రహించాలని, అవకాశాన్ని బట్టి సమాజానికి సేవలందించాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ కోరారు.అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు మాట్లాడుతూ౼ పోలీసు ఉద్యోగులు క్రమశిక్షణతో పనిచేస్తారన్నారు. పోలీసు రిక్రూట్‌మెంట్ పనుల్లో ఉదయం 0౩౦30 గం॥లకే విధులకు హాజరుకావడం, వారి కర్తవ్య దీక్షకు, క్రమశిక్షణకు నిదర్శనమన్నారు. పోలీసు కుటుంబాల్లో వారి భార్యలు కుటుంబ బాధ్యతలు చేపట్టి, పిల్లల చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం వలన నేడు పోలీసు పిల్లలు మంచి వృద్ధిలోకి వస్తున్నారన్నారు. అదే విధంగా ఎటువంటి క్రమశిక్షణ చర్యలు లేకుండా ఉద్యోగ విరమణ చేయడంలో వారి భాగస్వామ్యుల పాత్ర ఎనలేనిదని అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు అన్నారు. అనంతరం, ఉద్యోగ విరమణ చేసిన ట్రాఫిక్ ఎస్ఐ తాడంగి సింహాచలం, సిసిఎస్ ఎఎస్ఐ కోరాడ ప్రకాష్ రావు, కమ్యూనికేషన్ ఎఎస్ఐ జి.వి. సత్యన్నారాయణ, ఆఫీసు సూపరింటెండెంట్ బి. సూర్యారావు, ఎఆర్ హెచ్‌సిలుఆకుల శంకరరావు, తుంపల్లి శంకరరావు, హెూంగార్డులు మహ్మద్ గౌస్, బాసిన కృష్ణ దంపతులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ నూతన వస్త్రాలను, పండ్లు, సాలువలతోను, పూలమాలతోను, జ్ఞాపికలతో సత్కరించి, ఘనంగా "ఆత్మీయ వీడ్కోలు" పలికారు. అదే విధంగా పోలీసు ఉద్యోగుల కోఆపరేటివ్ సొసైటీ తరుపున కార్యదర్శి నీలకంఠం నాయుడు జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా ఉద్యోగులను సాలువలతో సత్కరించి, జ్ఞాపికలను మరియు కోఆపరేటివ్ చెక్‌లను అందజేసారు. ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసు ఉద్యోగులు సేవలను గుర్తిస్తూ, జిల్లా పోలీసుశాఖ తరుపున ఎస్పీ గారు తమకు "ఆత్మీయ వీడ్కోలు"ను పలకడం, సన్మానించడం తమ జీవితంలో ఎన్నటికీ మరువలేమని, జిల్లా ఎస్పీ గార్కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు, ఎఆర్ డిఎస్పీ శేషాద్రి, ట్రాఫిక్ డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎస్సీ మరియు ఎస్టీ సెల్ డిఎస్పీ బి. మోహనరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐలు వై.వి.శేషు, జి. రామకృష్ణ, వన్ టౌన్ సిఐ ఎర్రం నాయుడు, ఆర్ఐలు శంకరరావు, రామకృష్ణ, రమేష్ మరియు ఇతర పోలీసు అధికారులు, ఉద్యోగవిరమణ చేస్తున్న పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు మరియు ఉద్యోగులు పాల్గని, శుభాకాంక్షలు తెలిపారు.

# అంగన్వాడీలకు బయోమెట్రిక్ హాజరు నుండి విముక్తి
## ఐసిడిఎస్ జాయింట్ డైరెక్టర్ ఏఐటియుసి నాయకులకు హామీ


జెడికి విన్నవిస్తున్న ఏఐటియుసి నాయకులు

నర్సీపట్నం : అంగన్వాడీలకు బయోమెట్రిక్ హాజరు నుండి విముక్తి కలిగింది. ఈవిషయాన్ని ఐసిడిఎస్ జాయింట్ డైరెక్టర్ ఏఐటియుసి నాయకులకు హామీ ఇచ్చారు. బయోమెట్రిక్ విధానం అమలును ఉపసంహరించాలని, పెండింగ్ బిల్లులు జనవరి నెల వేతనం ఈ వారంలో జమ అవ్వాలన్నారు. వేసవిలో అంగ న్వాడీ కేంద్రాలు ఒక పూట మాత్రమే నిర్వహిం చాలని ఏఐటియుసి రాష్ట్ర గౌరవఅధ్యక్షులు రావులపల్లి రవీంధ్రనాధ్, రాష్ట్ర కార్యదర్శి మంజుల ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమశాఖ జెడి శివపార్వతికి విన్నవించారు. దీంతో ఆమె బయోమెట్రిక్ విధానంను అంగన్వాడీలకు విముక్తి కలిగిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# విశాఖ వెళ్లిన అనకాపల్లి టీడీపీ శ్రేణులు



అనకాపల్లి : విశాఖపట్నం జీవిఎంసీ కార్యాలయం వద్ద ఉన్న, గాంధి విగ్రహం వద్ద తెలుగుదేశంపార్టీ ఆద్వర్యంలో జరుగుతున్న, మోడీ గో బ్యాక్ కార్యక్రమానికి అనకాపల్లి నుండి కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. అనకాపల్లి శాసన సభ్యులు పీలాగోవిందసత్యనారాయణ, విశాఖఅర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, గోల్డ్ వాసు, పచ్చికూర రాము, పిట్ల రాజు, దాడి చిన్న, తరలివెళ్లిన వారిలో ఉన్నారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన కార్యక్రమంలో జిల్లాకు చెందిన నేతలతో పాటు, నిరసన కార్యక్రమం చేపట్టారు.

# వైయస్ఆర్‌సీపీలోకి భారీ చేరికలు



పెద్దాపురం : పెద్దాపురం వైయస్ఆర్‌సీపీలో పట్టణంలో వివిధ సామాజిక వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో చేరారు. స్థానిక మరిడమ్మ అమ్మవారి సమావేశ మందిరంలో వైయస్ఆర్‌సీపీలో కో ఆర్డినేటర్ దేవులూరి దొరబాబు సమక్షంలో సుమారు 200మంది విశ్వ బ్రాహ్మణులు వైయస్ఆర్‌సీపీ లోకి చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి దొరబాబు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కింతాడ గంగ, కింతాడ సత్యనారాయణ, గౌరి పట్టపు గోపి, శ్రీ శైలపు శ్రీనివాసరావు,పెదపూడి బ్రహ్మం, పెదపూడి శంకరరావు, కొమ్మోజి బాబూజీ, అబ్బాస్ మొదలగు వారు చేరారు. ఈ సమావేశంలో గోలి వెంకట అప్పారావు (దొరబాబు), దవులూరి సుబ్బారావు, పలువురు పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పన్న స్వర్ణపుష్పాల తయారీకి
# భక్తుల నుంచి విరాళాల వెల్లువ



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనారసింహస్వామి వారికి స్వర్ణ పుష్పార్చనలో వినియోగ నిమిత్తం 132 బంగారు సంపంగి పుష్పాలను సుమారు 75 లక్షల రూపాయలతో సింహాచలం దేవస్థానం సిద్ధం చేయిస్తుంది. ఒక్కొక్క పుష్పానికి సుమారు 64 వేల రూపాయలు ఖర్చుకానుంది .ఈ పుష్పాలు తయారీకి భక్తులనుంచి భారీగా స్పందన వస్తుంది మొన్నటికి మొన్న విజేఎఫ్ అధ్యక్షుడు గంట్లశ్రీనుబాబు మరొక వ్యాపారవేత్త బంగారు 4 పుష్పాలకు 2:56 లక్షలు దేవస్థానానికి విరాళము ఇవ్వగా గురువారము మరొక ధాత పుష్పాలకు విరాళమివ్వగా శుక్రవారం విశాఖపట్నం ప్రాంతానికి చెందిన కె .సత్యన్నారాయణ వక పుష్పానిగాను 64 వేల రూపాయల చెక్ ను ఆలయఏఈఓ ని కలిసివారికి అందజేశార . స్వర్ణపుష్పాల తయారీకి భక్తులనుంచి విరాళాలు భారీగా వేస్తుండటం తో ఆలయ అధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పెద్దాపురంలో శరవేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు

పెద్దాపురం : ఎన్నికల సమరం ప్రారంభమైన నేపథ్యంలో పెద్దాపురం నియోజకవర్గంలో ఆసక్తికర రాజకీయ పరిణామాలకు అంకురార్పణ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పెద్దాపురం నియోజకవర్గాన్ని, పట్టణాన్ని అత్యంత ప్రతి ష్టాత్మకంగా అభివృద్ధి చేసినట్లు ప్రచారంలో వున్నది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రి చిన రాజప్పకి రానున్న 2019 ఎన్నికలలో పెద్దాపురానికి బదులు, మరొకచోట అసెంబ్లీ సీటు కేటాయిస్తారన్న ప్రచారం విస్త్రతంగా జరుగుతున్నది.

పార్టీ ఆవిర్భాం నుండి, దివంగత ముఖ్యమంత్రి యన్‌టిఆర్‌తో కలిసి పార్టీ అధికారంలోకి రావడానికి ప్రచారం చేసి, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పదవులు పొందిన, క్షేత్రస్థాయిలో ప్రజాభిమానం పొందిన బొడ్డు భాసర రామారావుకి చినరాజప్ప స్థానంలో టీడీపీ పెద్దాపురం అసెంబ్లీ టికెట్ కేటాయించడం జరుగునని కూడా ప్రచారం జరుగుచున్నది. ఇక కాకినాడ పార్లమెంటు టీడీపీ అభ్యర్థిగా సునీల్ పేరు దాదాపు ఖరారైనట్లు, ఆయన మార్చి 1,2 తేదీల్లో పార్టీలో ముఖ్యమంత్రి సమక్షంలో పార్టీలో చేరనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రముఖ కాపు ఉద్యమ నేత, ఆడితప్పని, మడమ తిప్పని, అత్యంత నిజాయితీ పరుడుగా పేరుగాంచిన ముద్రగడ పద్మనాభం త్వరలో వైయస్ఆర్‌సీపీలో, జనసేనలో చేరనున్నట్లు ప్రచారం జరుగుచున్నది.

గత 4 సంవత్సరాలుగా పెద్దాపురం నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ కో ఆర్డినేటరుగా ఉండి, ప్రస్తుతం వైఎస్సార్ కో ఆర్డినేటర్ దవులూరి దొరబాబుతో ఉన్న తోట సుబ్బారావునాయుడు త్వరలో తెలుగు దేశం పార్టీలో చేరనున్నారన్న ప్రచా రం అందరిని ఆశ్చర్య పరుస్తుంది. ఈ నేపథ్యంలో పెద్దాపురం రాజకీయం రసవత్తరంగా మారిందని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## వైసీపీ నాయకుల పేర్లతో
# అన్‌లైన్‌లో ఓట్ల తొలగింపుకు ఫారం7 దరఖాస్తులు



భీమునిపట్నం : భీమిలి డివిజన్ లో వున్న 15,17,23 వార్డులు, బూత్ నెంబర్ లు 173,174, 175,176,177 సుమారు వంద ఓట్లను తొలగించేలా అన్ లైన్ లో ఓట్ల తొలగింపుకు ఫారం 7 దరఖాస్తు సుమారు ఐదుగురు వైసిపి నాయ కుల పేరు ఫోటో లతో దరఖాస్తులు వచ్చాయని ఆర్.ఐ.రామకృష్ణ వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి రాంబుక్త.ప్రభాకర్ నాయుడు కు తెలిపారని.వెంటనే వై.సి.పి. నాయుకులు తాహసిల్దార్ కార్యాలయంలో వాటిని చూసి ఆశ్చర్యం పోయారు.నాయుకులు ఓట్ల తొలగింపు కోసం దరఖాస్తు చేయలేదని ఎలా జరిగిందో మాకు తెలీడం లేదని వారు తెలిపారు. ఈ విష యం పై తహసిల్దార్ టి.కళ్యాణ్ చక్రవర్తిని అడుగుగా ఆయన మాట్లాడుతూ ఫారం 7 దరఖాస్తు లపై విచారణ జరిపాక వాటిని తొలగిస్తామని ఇలాంటివి అన్ లైన్ లో ఎలా వస్తున్నాయో విచారణ చేసి వారి పై కేసు నమోదు చేసి వారిని అరెస్ట్ చేస్తామని అన్నారు. దీని పై మీకు సంబంధం లేదని ఒక దరఖాస్తు ఇవ్వమని చెప్పారు. అలాగే దీనిపై పోలిస్ స్టేషన్ కి కూడా వెళ్లి కంప్లైంట్ ఇస్తే వారు ఎక్కడ నుంచి అప్లయి చేసారో విచారణ చేసి వారి పై చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది కేవలం కుట్ర పూరితమైన చర్య అని మేము ఎటువంటి వారి పెర్లను తొలగించమని దరఖాస్తు పెట్టలేదని తెలిపారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి పిర్యాద్ చేశారు. ఇందులో వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి రాంబుక్త.ప్రభాకర్ నాయుడు, నాయుకులు గుండాసు.మదునాయుడు పొడుగు లక్ష్మణ రావు, బి.సంజీవరావు, ఎస్సి సెల్ కార్యదర్శి ఎ.సూర్య ప్రకాష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యలపై మానిటరింగ్ సెల్ ప్రారంభం

విజయనగరం : గ్రామీణ త్రాగునీటి సరఫరా పారిశుధ్య పర్యవేక్షక ఇంజినీరు కార్యాలయంలో...

ఎపిడిమిక్స్ త్రాగునీటి సమ స్యలపై మానిటారింగ్ సెల్ ఏర్పాటుచేశామని గ్రామీణ నీటిసరఫర అధికారి తెలిపారు. ఇది పార్వతీపురంలో కూడా ప్రారంభించామని తెలిపారు. విజయనగరం ప్రజలు ఎమైనా ఫిర్యాదులుంటే 91001 20711 నెంబరుకు, పార్వతీ పురం ప్రజలు 91001 20789 నెంబరుకు సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు

## పైలెట్ ప్రాజెక్ట్ ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు ఇన్నోవేషన్ విభాగం అయినటువంటి ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ, ప్రభుత్వ సంస్థల కార్యక్రమాలు మరియు పథకాలను వాస్తవంగా ఉపయోగించుకునే లబ్దిదారులకు అనుసంధానించడం మరియు ప్రోత్సాహించడం మరియు ఆయా కార్యక్రమాలు మరియు పథకాల పట్ల వారికున్న సంతృప్తి గురించి తెలుసుకోవడానికి ఒక పోర్టల్‌ను ప్రారంభించింది. రాష్ట్రంలోని పౌరులకు నాణ్యమైన జీవనాన్ని అందించడంలో మరియు ఆ ప్రక్రియలో భాగంగా మరిన్ని ఉపాధి అవకాశాలను సృష్టించడంలో సృజనాత్మకమైన ఆలోచనలు కలిగిన వారికోసం మరియు ఆవిష్కర్తల కోసం సంపూర్ణమైన మరియు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి ఆంధ్రప్రదేశ్ స్టార్టప్ మరియు ఇన్నోవేషన్ పాలసీని అమలు చేసే ఏజెన్సీగా ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ అందుకు కట్టుబడి ఉన్నది. అటువంటి వాతావరణా న్ని సృష్టించడం లో భాగంగా, ప్రతిభ కలిగిన ఎంటర్‌ప్రెన్యూర్లు మరియు ఇన్నోవేటర్లను ఏజెన్సీ స్వచ్ఛందంగా గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా మార్కెట్ అందుబాటు, వృద్ధి, ప్రతిభా సముపార్జన మరియు బి2జి సేవలను అందించి వారి సంస్థ ఎదుగుదలకు దోహదపడనున్నది. అందుకు మద్దతు అందించే కార్యక్రమాల్లో భాగంగా, స్టార్టప్‌లు అందించే ప్రత్యేక ప్రాజెక్టులు మరియు కార్యక్రమాలను ఏజెన్సీ పరిశీలించి వాటిని పైలెట్ ప్రాజెక్టుగా సిఫారుసు చేస్తుంది మరియు ప్రాజెక్ట్ అందించేవారికి మద్దతును, వనరులను అందజేస్తుంది. ఈ పైలెట్ ప్రాజెక్ట్‌లు రాష్ట్రంలోని ఒక ప్రత్యేక భౌగోళిక ప్రాంతంకు చెందిన పౌరులకు సేవలను అందిస్తాయి. మెస్సర్స్ వెగ్గా యాప్‌సాల్ ప్రయివేట్ లిమిటెడ్ మరియు దాని అప్లికేషన్ అయినటువంటి "వింగ్స్" అలాంటి ప్రతిపాదిత కార్యక్రమాలలో ఒకటి. వ్యక్తిగతస్థాయి సంబంధాలు మరియు సంతృప్తిని తెలుసుకోవడం ద్వారా పౌరులలో విశ్వాసాన్ని పెంచడం వలన పౌరులను మరియు పాలకులను మరింత చేరువ చేయవచ్చని ఇన్నోవేషన్ సొసైటీ నమ్ముతుంది. వెగ్గా తన అంకితభావం కలిగిన నిర్వహణ మరియు కార్య నిర్వాహక పర్యవేక్షణ ద్వారా ఐటి మరియు మొబైల్ అప్లికేషన్ల రంగంలో గ్లోబల్ సొల్యూషన్స్‌ను అందించడంలో పరిశ్రమలో సరైనటువంటి ప్రత్యేకమైన డొమైన్, లోతైన సాంకేతికత మరియు బలమైన విధానంను కలిగివున్నది. మొబైల్ మరియు ఐటి సొల్యూషన్స్ మరియు పరిశ్రమలో ఉన్న అత్యుత్తమ ప్రొడక్టులు ప్రపంచవ్యాప్తంగా సమయం విలువను అందించడమే కాకుండా ఆర్‌పిఎ (ఎఐ మరియు ఎమ్‌ఎల్ ఉపయోగిస్తూ రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్)తో ఖాళీలను గుర్తించడానికి మరియు పూరించడానికి సహాయప డుతుంది.

# మోదీ దేశ ద్రోహి...

## ఉగ్రవాదంపైనే పోరాటం...దేశాల మధ్యకాదు
## ప్రత్యేకహోదా ఇచ్చేది కాంగ్రెస్ మాత్రమే
## భరోసా యాత్రకు విశేష స్పందన:రఘువీరారెడ్డి



కాకినాడ : కేంద్రంలో అధికారం చేపట్టి ఐదేళ్ళు పూర్తి చేసుకొంటున్న భాజాపా పాలకులు ప్రతీఅంశాన్నీ రాజకీయం చేయడంలో సిద్ధహస్తులని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ .రఘువీరారెడ్డి ఆక్షేపించారు.ప్రత్యేక హోదా ప్రజాభరోస యాత్ర గురువారం రాత్రి కాకినాడలో ప్రవేశించిన సందర్భంగా శుక్రవారం ఉదయం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహిస్తూ ఆయన కర్ణాటక ముఖ్యమంత్రి యడ్యూరప్పను భారత ప్రధాని మోదీని పాలనా విధానాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు.పుల్వామా ఉగ్రదాడిలో అశువులు బాసిన సైనికుల ప్రాణ త్యాగాలను, అనంతరం జరిగిన భారత దాడిని వెరసి రాజకీయం చేసేందుకు యడ్యూరప్ప తీవ్రంగా ప్రయత్నిస్తున్నారన్నారు.పుల్వామా నేపథ్యంలో భాజాపా పార్టీకి కర్ణాటకలో 22 ఎంపీ స్థానాలు వస్తాయని చేస్తున్న ప్రేలాపనలను,రాజకీయ ఉన్మాద ఆలోచనలు అనక తప్పదన్నారు. మారోప్రక్క ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదాను ఇవ్వడం మరచి ఆంధ్రా అభివృద్ధికి ఎంతో చేస్తున్నామని పత్రికల్లో లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని ప్రకటనల కోసం మోదీ వెచ్చిస్తుండటాన్ని చూస్తే ....ఆయనను దేశ ద్రోహిగా అభివర్ణించక తప్పదన్నారు.మరోప్రక్క తానే ప్రత్యేకహోదాకోసం చూసిచూసి చివరకు కేంద్రంతో కయ్యానికి కాలుదువ్వుతున్నారంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ప్రకటనలకే ప్రజాధనానాన్ని ఖర్చు బెడుతూ రాష్ట్ర ఖజానాన్ని దివాళా తీస్తున్నారని ఎద్దేవా చేసారు.ఆంధ్ర ప్రదేశ్‌కు రైల్వే కొత్త జోన్‌ను ప్రకటిస్తూనే ఆజోన్‌కు ప్రధాన కేంద్రమైన విశాఖ పట్టణాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం మోదీకే దక్కిందని దుయ్యబట్టారు.ప్రత్యేక హోదా ప్రజా భరోస యాత్ర గత నెల 19న ప్రారంభమై 10వ రోజుకు తూర్పుగోదావరి జిల్లాలో చేరుకోవడంతతో విజయవంతంగా యాత్రను ముందుకు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. అందుకు అవసరమైన అనుమతులను ఆంధ్రప్రదేశ్ డీజీపీ ఎప్పుడో ఇచ్చారని 11వ రోజు తాము విశాఖ పట్టణం చేరుకొనేందుకు అనుమతులున్నా అకస్మాత్తుగా ప్రధాని పర్యటన వంకతోవా అనుమతులను రద్దు చేయడం శోచనీయమని పేర్కొన్నారు. అయినప్పటికీ తమ పర్యటన కొనసాగుతుందన్నారు. కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పళ్ళరాజు మాట్లాడుతూ ప్రత్యేక హోదాతోనే ఆంధ్ర ప్రదేశ్‌కు సార్వత్రిక అభివృద్ధిని సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీకి ఎంతో నమ్మకం ఉందని అందు వల్లే 58 నెలలుగా ప్రత్యేక హోదా రణాన్ని కొనసాగిస్తువస్త్రుందని తెలిపారు.కానీ తెలుగుదేశం ,వైఎస్సార్ పార్టీలు వాటిని వేరేగా ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. భారత దేశపు సైనికులపై ఉగ్రదాడి జరగడంపైన మాత్రమే దేశం పక్కదేశంలోని ఉగ్రవాదులపై సాయుధ పోరాటాన్ని కొనసాగించిందని పేర్కొన్నారు. పాకిస్తాన్ సైనికులకు చిక్కినా...హింసలు పెట్టినా దేశ భద్రతను రహస్యాలను ఉగ్గబట్టి సాహసోపేతమైన ప్రదర్శన చేసిన కెప్టెన్ అభినందన్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకంగా అభినందిస్తుందన్నారు.

ఆయన విడుదల హర్షణీయమన్నారు. సైనికుల త్యాగాలను రాజకీయం చేయకుండా యుద్ధ తంత్రాన్ని వీడి ఇరుదేశాలు చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ సమావేంలో రాష్ట్ర బిసిసెల్ అధ్యక్షులు నులుకుర్తి వెంకటేశ్వరరావు,మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు,కిష్టాఫర్, బుచ్చిమహేశ్వరరావు,రాకేష్ రెడ్డి,మార్టిన్ లూథర్, జంగా గౌతం,ఆకుల వెంకట రమణ,తదితరులు పాల్గొన్నారు.అనంతరం మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నల్లరిబ్బన్ ,దుస్తులతో కొద్ది సేపు ప్రదర్శన చేసారు.

## జాస్వామ్య వ్యవస్థలో ఓటే ఆయిదం



మధురవాడ, ఓటుహక్కు ప్రజాస్వామ్యానికి పునాదని పీఎంపాలెం ట్రాఫిక్ ఎస్.ఐ. కే.కే.ఆర్.నరసింగ రావు అభిప్రాయపడ్డారు, ఏబీవీపీ ఆధ్వర్యంలో "నేషన్ ఫస్ట్ - వోటింగ్ మస్ట్" అనే అంశం పై స్థానిక డిగ్రీ కళాశాల సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగ ట్రాఫిక్ ఎస్.ఐ. మాట్లాడుతూ పద్దెనిమిది ఏళ్ళ దాటినా ప్రతీఒక్కరు తప్పకుండ ఓటుహక్కును నమోదుచేసుకోవాలని అదేవిదంగా ఓటును వినియోగించుకోవాలని తెలిపారు. అందరు విధిగా పోలింగ్లో పాల్గొంటేనే దేశం అభివ ృద్ధి జరుగుతుందని, నిజాయితీ గల పాలన బలమైన ప్రజాస్వామ్యం కోసం ప్రజలు విద్యార్థులు ఓటుహక్కు అనే ఆయుధాన్ని వినియోగించాలని విద్యార్థులకు సూచించారు . ఈ కార్యక్రంలో జిల్లా %హ . ఖీ .ఐ% కన్వీనర్ హరిప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ అప్పలరాజు, సురేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మోడి సభకి తరలి వెల్లిన అరకు నియోజక వర్గ కన్వీనర్



అరకు: అరకులోయ నియోజక వర్గం నుండి అరకులోయ నియోజక వర్గ కన్వీనర్ వంతల.రామచందర్ విశాఖపట్నంలో మోడి పెడుతున్న ప్రజా చైతన్య యాత్ర కి నియోజక వర్గం నుండి సుమారు 150 మంది కార్యకర్తలతో తరలి వెళ్ళారు.ఆయాన ఈ సంధర్భంగా మాట్లాడుతూ జిల్లాలో రైల్వే జోన్ ప్రకటించడంతో సంతోషం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో వున్న సమస్యలు ఈ యాత్రలో తెలుసుకొని పరిష్కారం కొరకు విశాఖపట్నం వస్తున్నారు అన్నారు.ఈ సభకు ఆయనాతో పాటు ఆనంద్ దేవాదాస్ డొంబు చంటి విశ్వానాథ్ తదితరలు వెళ్ళారు.

### విశాఖలో వామపక్షాల ఆధ్వర్యాన
## మోడీ గో బ్యాక్
### బిజేపివి బుకాయింపు రాజకీయాలు, : సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు పి.మధు, కె రామకృష్ణ





విశాఖపట్నం: " మోడీ గోబ్యాక్... ఏపికి అన్యాయం చేసిన ద్రోహి.. రావద్దు... అంటూ వామపక్షాల ఆధ్వర్యాన శుక్రవారం విశాఖలో నిరసన మంటలు ఎగసిపడ్డాయి...విశాఖ నగరం మోడీ వ్యతిరేక వ్యాఖ్యలు, నినాదాలతో హోరెత్తింది. దేశ ప్రధాని నరేంద్రమోడీ విశాఖ పర్యటనను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున విశాఖ జివిఎంసి గాంధీ బమ్మ వద్ద నినాదాలు చెలరేగాయి..పలు తరగతులకు చెందిన ప్రజానీకం ఈ కార్యక్రమంలో పాల్గన్నారు.. . సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు పి.మదు, కె రామకృష్ణ సారధ్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మట్టి కుండలతో నేతలు నిరసన చేపట్టారు... అనంతరం వామపక్షాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వందలాది మంది ఎర్రజెండాలు చేబూని సాయంత్రం జరుగనున్న ప్రధాని మోడీ సభ జరిగే రైల్వే గ్రౌండ్స్ వైపు ర్యాలీగా వెళ్తుండగా నగరంలోని దొండపర్తిలోగల రైల్వే డిఆర్ఎం కార్యాలయం వద్ద పోలీసు బలగాలు పెద్ద సంఖ్యలో మోహరించి నేతలను, వారితో పాటు వచ్చిన వామపక్షాల నాయకులు, కార్యకర్తలు, మహిళలను పెద్ద సంఖ్యలో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వామపక్ష నేతలను విచక్షణారహితంగా రోడ్లపై ఈడ్చుకెళ్లి అరెస్టులకు పాల్పడ్డారు.. ఈ సందర్భంగా కార్యకర్తలు పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ పోలీసుల దాష్టీకాలను ప్రతిఘటిస్తూ అరెస్టులపై మండిపడ్డారు.. అరెస్టులు దుర్మార్గమని, మోడీ విశాఖ వచ్చే అర్హత లేదంటూ నినదించారు.. 5ఏళ్లు కాదు 10ఏళ్లు హోదా ఇస్తామంటూ పార్లమెంట్‌లో ప్రకటించిన బిజెపి నేతలు ఈ హామీని అటకెక్కించారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు సిహెచ్‌నరసింగరావు ఎద్దేవా చేశారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ప్రకటనలో మోసపూరితమైన అన్యాయం ఉత్తరాంధ్ర వాసులకు జరిగిందన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించకపోగా కడప ఉక్కు పరిశ్రమ ఊసు కూడా ఎత్తడం లేదన్నారు.. "

sంద్రంతో అంటకాగిన చంద్రబాబు ఇప్పుడు నిరసనలు చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు.. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ తిరుపతి వెంకటేశ్వరస్వామి సాక్షిగా మోడీ ఇచ్చిన విబజన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీలో మొండి చేయి చూపారన్నారు.. 11 కేంద్ర విద్యాసంస్థలకు నిధులు మంజూరు చేయలేదన్నారు.. సిపిఎం, సిపిఐ నగర, జిల్లా కార్యదర్శులు డా.బి.గంగారావు, కె లోకనాథం, పైడిరాజు, వెంకటరమణ సహా నేతలు ఆర్‌విఎస్‌కుమార్, మణి, విమల, మాధవి తదితరులు సహా వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గన్నారు.

## పల్లె పల్లెకు సిపిఐ జెండా :
## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు రావుల వెంకయ్య పిలుపు



కాకినాడ : రానున్న ఎన్నికల దృష్ట్యా సిపిఐ పార్టీ ని పల్లె పల్లెకు తీసుకువెళ్లాలని తద్వారా బొర్జవ పార్టీలకు బుద్ధి చెప్పాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రావుల వెంకయ్య పిలుపునిచ్చారు .శుక్రవారం ఉదయం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ నగర నిర్మాణ విస్త ృతస్థాయి సమావేశం పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి సుబ్బారావు అధ్యక్షతన జరిగింది .ముందుగా వెంకయ్య మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ధన రాజకీయాలను బుద్ధి చెప్పే విధంగా పార్టీ శ్రేణులు పని చేయాలని ఆయన కోరారు ప్రజాస్వామ్యాన్ని రక్షించే విధంగా మార్పు తెచ్చే విధంగా సిపిఐ సిపిఎం జనసేన పని చేయాలన్నారు.భాజాపా,తెలుగుదేశం, వైఎస్సార్ సీపీ పార్టీలను ఓడించడానికి అందరూ కృషి చేయాలన్నారు చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో తాయిలాలు ప్రకటించి ప్రజలని మోసం చేసి ఏదో విధంగా అధికారానికి అనేక అడ్డదారులు తొక్కుతున్నారు కానీ ఈ రాష్ట్ర ప్రజలు కచ్చితంగా చంద్రబాబుకు బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు. ఈ జిల్లాలో అమలాపురం గన్నవరం ఈ రెండు స్థానాల్లో పోటీ చేయడానికి ఇప్పటికే జనసేన పార్టీకి లెటర్ ఇచ్చిందని ఎన్నికల షెడ్యూల్ రాగానే అభ్యర్థిని ప్రకటించి ముందుకు వెళ్తామని ఆయన కోరారు. సిపిఐ సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ ఈ ఎన్నికలు ధనస్వామ్య ప్రజాస్వామ్యమా తేలిపోతుందని ఆయన తెలిపారు జిల్లాలో ఇద్దరు మంత్రులు ఇసుక మట్టి దోచుకున్నారని దోచుకున్న డబ్బును దోచుకున్న డబ్బును పార్టీలకు పంచాలని వచ్చే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు బుద్ధి వచ్చే విధంగా పార్టీ శ్రేణులు పని చేయాలని ఆయన కోరారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ కార్మిక కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులందరూ మోడీ చంద్రబాబుని ఇంటికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి లోవరత్నం,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి.అన్నవరం ,ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై బాబి ,పార్ీ టసీనియర్ నాయకులు పి ఎస్ నారాయణ, పప్పుఆదినారాయణ ,శివకోటి రాజు,తాతయ్య బొబ్బిలి సత్యనారాయణ ,వాసు ,అప్పన్న వాసువేణు తదితరులు పాల్గున్నారు పాల్గొన్నారు.

## వైయస్సార్ సి.పి. వార్డు స్థాయి సమీక్ష సమావేశం

మధురవాడ, గ్రేటర్ విశాఖ ఐదవ వార్డు పరిధి పిలక వాని పాలెం గల వై .ఎస్.ఆర్. సి.పి వార్డ్ అధ్యక్షుడు పోతిన శ్రీనివాస రావు నివాసంలో శుక్రవారం బూత్ స్థాయి కన్వీనర్ల సమీక్ష సమావేశం జరిగింది సమావేశానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి భీమిలి నియోజకవర్గం కన్వీనర్ ముత్తంశెట్టి శ్రీనివాస్ పి.ఏ. ఈ.ఎన్.ఎస్.చంద్రరావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా చంద్ర రావు మాట్లాడుతూ గతంలో భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఎన్నో అభివ ృద్ధి కార్యక్రమాలు చేసి మంచి గుర్తింపును తెచ్చుకున్నారు అని ఇప్పుడు ఇదే నియోజకవర్గం నుంచి పోటీ చేయడం మన అద ృష్టమని ముత్తంశెట్టి శ్రీనివాసరావు ని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన అవసరం మనపై ఉందని కావున వార్డులో ఉన్న కన్వీనర్లు అంతా వారి పరిధి లో ఉన్న ఓటర్లకు జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న ఎలక్షన్ లో వైఎస్ఆర్ పార్టీ ఫ్యాన్ గుర్తు కు ఓట్లువేసే విధంగా అందరూ శ్రమించి వైయస్సార్ పార్టీ గెలుపుకు పాటుపడాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఐదవ వార్డ్ కార్యదర్శి అప్పారావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మల్లు వలసజగదీశ్వర రావు, వైయస్సార్ పార్టీవిశాఖ పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి, వంకాయల మారుతి ప్రసాద్, బాబ్జి, బంగారు ప్రకాష్, రామిరెడ్డి, క ృష్ణవేణి, లీలావతి, వివిధ విభాగాలకు చెందిన బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## స్టీల్ వేతన చర్చలు మే వరకు వాయిదా వేయడాన్ని ఖండిస్తున్నాం - స్టీల్ సిఐటియు



పెదగంట్యాడ : న్యూఢిల్లీలో సెయిల్, వియస్‌పి ఉద్యోగుల వేతన చర్చల నిమిత్తం యన్‌జెసియస్ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో సెయిల్ చైర్మన్ మాట్లాడుతూ వేతన చర్చలు ఇప్పుడు కొనసాగింలేమని, ఈ ఆర్థిక సంవత్సరం పూర్తి అయిన తరువాత పరిశ్రమ యొక్క ఆర్థిక వ్యవహారాలు చూసుకుని ఈ సంవత్సరం మే నెలలో చర్చలు ప్రారంభిద్దామని ప్రకటించారు. దీనిపై సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ స్పందిస్తూ ఇప్పటికే సెయిల్ 64 వేల కోట్ల టర్నోవర్ సాధించిందని, 2640 కోట్లు నగదు లాభాలు సాధించిందని అయినా యాజమాన్యం చర్చలు జరపడానికి ముందుకు రాకుండా వాయిదా వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. తదుపరి సమావేశం తేది నిర్ణయించకపోవడం కార్మిక వ్యతిరేక చర్యగా పేర్కొన్నారు. వివిస్పీ ప్రతినిధిగా పాల్గొన్న అయోద్యరాం మాట్లాడుతూ గత వేతన ఒప్పందంలో యాజమాన్యం స్టీల్ మంత్రిత్వశాఖ ఆమోదించిన పెన్షన్ స్కీంపై డిపిఇ గైడ్‌లైన్స్ పేరుతో అమలు చేయకుండా తొక్కొ పెట్టడం శోచనీయమని తెలిపారు. ఒప్పందం ప్రకారం వివిస్పీలో కార్మికులకు అధికారులవలే 9 శాతం పెన్షన్ నిధికి యాజమాన్యం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## అప్పన్నను దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నాలక్ష్మీనారాయణ



సింహాచలం :సింహగిరి శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని భారతీయ జనతా పార్టీ రాష్ట్రఅధ్యక్షుడు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు శుక్రవారంనాడు స్వామివారిని దర్శించుకున్నారు. సింహగిరికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు .బేడా ప్రదిక్షణ కప్పస్థంబ ఆలింగనం అనంతరం అంతరాలయంలో అర్చక స్వాములు వీరి గోత్రనామములతో ప్రత్యేక అర్చనలు చేయగా అనంతరం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకున్నవీరికి ఆలయ వైదికులు వేద అశీర్వచనం పలుకగా ఆలయఅధికారులు వీరికి స్వామివారి చిత్రపటం ప్రసాదములు అందజేశారు

## టీడీపీ సీనియర్ నాయకుడు పెంటకోట అప్పల నాయుడు మృతి



ములగాడ: తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు నుండి ఇప్పటివరకు పార్టీకి ఎన్నో సేవలు అందించి ప్రజల్లో మంచికి మారు పేరుగా నిలిచిన పార్టీ బలోపేతానికి తనవంతు సాయం చేస్తూ ముందుకు నడిపించేవారు ఆయన మల్కాపురం జీవీఎంసీ 48 వార్డు ప్రకాష్ నగరంలో లో నివాసం ఉంటున్న తెలుగుదేశం పార్టీ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పెంటకోట అప్పలనాయుడు శుక్రవారం తెల్లవారుజామున స్వర్గస్తులయ్యారు ఈ వార్త తెలుసుకున్న పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు కన్నీరుమున్నీరయ్యారు ఈ విషయం తెలుసుకున్న పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు అప్పలనాయుడు నివాసానికి చేరుకొని పార్టీ నాయకులతో కలిసి కొంతసేపు మౌనం పాటిస్తూ తన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ అప్పలనాయుడు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ పెంటకోట అప్పలనాయుడు తెలుగుదేశం పార్టీకి ఒక కంచుకోట ని ఈ రోజు ఆయన మన అందరూ మధ్య లేకపోవడం ఎంత దురద ృష్టకరమని ఆయన తెలుగుదేశం పార్టీ స్థాపించిన అప్పటినుండి ఇప్పటివరకు రాత్రి పగలు పార్టీకే శ్రమించారని ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు.

## వైకాపా పోరాటంతోనే విశాఖ రైల్వే జోన్ సాధ్యమైంది

### అనకాపల్లి పార్లమెంటు సమన్వయకర్త గుడివాడ అమర్‌నాథ్

విశాఖపట్నం: కేంద్రంలో తమ ఎం.పి.లు పోరాడి తెలుగు రాష్ట్ర ప్రజల ఆకాంక్ష విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ సాధించుకుంటే నేడు సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నాయని ప్రధాన ఉద్దేశంతో టిడిపి నాయకులు ధర్నాలు చెయ్యడం సిగ్గుచేటని అనకాపల్లి పార్లమెంటు సమన్వయకర్త గుడివాడ అమర్‌నాథ్ అందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం మద్దిలపాలెం దరి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అనే జపం చేసిన టిడిపి నాయకులు నేడు నమ్మం మోడి.. అని మాట్లాడటం దురద ృష్టకరమని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల కోసం పోరాటాలు చేసిన ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని, రాష్ట్ర ప్రజల సమస్యల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, రానున్న రోజుల్లో టిడిపి పార్టీకి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు అని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ అంటేనే మునిగిపోయే నావ లాంటిదని అందుకే ఆ పార్టీ ప్రజాప్రతినిధులు తమ పార్టీలోకి వందలాది మంది కార్యకర్తలతో తరలి వస్తున్నారని వెల్లడించారు. అలాగే రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఒక ప్రజాప్రతినిధి స్థాయిలో మాట్లాడకపోవడం అయన రాజకీయ పరిపక్వత లేనితనానికి ఒక ఉదాహరణ అని స్పష్టం చేశారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగన్మోహన్ రెడ్డిని విమర్శించడం చంద్రబాబుకు ఆనవాయితీగా మారిందన్నారు. రైల్వే జోన్ గురించి వైఎస్సార్ సీపీ ప్రశ్నిస్తే జగన్మోహన్ రెడ్డికి సంబంధం ఉందన్న మంత్రి లోకేష్ మాటలు హాస్యాస్పదం. అసలు వాల్తేరు డివిజన్‌తో



కూడిన జోన్ ఇవ్వమని ఎప్పుడైనా సీఎం అడిగారా? కనీసం లేఖ రాశారా ? జోన్ కోసం వైఎస్సార్ సీపీ పోరాడితే ఎద్దేవా చేసిన టీడీపీ నాయకులు డివిజన కోసం పోరాడటమంటే జనం ఎలా నమ్ముతారని ఎద్దేవా చేశారు. డివిజన్ లేకుండా ఎక్కడా జోన్ లేదు..అందుకే వాల్తేర్ డివిజన్ జోన్‌తో కూడిన జోన్ కోసం వైసీపీ ఇప్పుడు డిమాండ్ చేస్తోంది. టీడీపీ మునిగిపోయిన నావ. దీనికి కెప్టెన్ చంద్రబాబు నాయుడు. జగన్ నివాసం గురించి మాట్లాడే లోకేష్ తమ ఇంటి గృహ ప్రవేశానికి ఎవరినైనా పిలిచారా? జగన్ ఇంటి గురించి మాట్లాడే సీఎం ఆంధ్రా లో ఎందుకు నివాసం ఉండటంలేదు. చంద్రబాబు అవినీతి చక్రవర్తి.. తిన్న డబ్బు ప్రజల సహకారంతో తిరిగి రాబడతాం అని అమర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రొంగలి జగన్నాథం, రవి రెడ్డి , కోలా గురువులు తదితరులు పాల్గొన్నారు.

## యానాంకు ప్రత్యేక హోదా ఇవ్వాలి

యానాంః కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రత్యేక హోదా భరోసా యాత్రకు యానాంలో ఘన స్వాగతం లభించింది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తే చెంతనున్న యానాంకు కూడా ప్రత్యేక హోదా వర్తింపజేయాలని పీసీసీ అధ్యక్షుడు ఎన్. రఘువీరా రెడ్డికి యానాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.ఎ. సిరాజుద్దీన్, మునిసిపల్ మాజీ చైర్మన్ గిడ్ల చంద్రరావులు నాలుగు పేజీల వినతిపత్రాన్ని అందజేశారు. 2013లో రాష్ట్ర విభజన జరగడంతో ప్రత్యేక హోదా వస్తుందన్న అంచనాలతో యానాం నుంచి పలు పరిశ్రమలు ఆంధ్రాకు తరలిపోయాయని, దీంతో ఆర్థికాభివృద్ధి కుంటుపడిందని వివరించారు. యానాం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలా ఉండేదన్న విషయాన్ని గుర్తు చేశారు. యానాం వచ్చిన రఘువీరా రెడ్డికి జాతీయ రహదారిలోని ఇందిరాగాంధీ, నెహ్రూ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మట్టపర్తి సుబ్బారావు, కోనా కొండబాబు, కాశి లక్ష్మణ స్వామి, చీకట్ల సత్యనారాయణ, మల్లాడి సత్తిబాబు, వందలాదిమంది నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించాలి

యానాంః విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ఇష్టంతో చదివి ఉత్తమ ర్యాంకులు సాధించాలని యానాం పరిపాలనాధికారి శివరాజ్ మీనా అన్నారు. స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. విద్యార్థులు చదువుకునేందుకు యానాంలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని విజయాలు సాధించాలన్నారు. ఇన్ని సదుపాయాలు న్నప్పటికీ ఈ కళాశాలలో 50 శాతం ఉత్తీర్ణత రావడం బాధకలిగిస్తోందన్నారు. విద్యార్థులు అధిక మార్కులతో పాటు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేదిశగా కృషి చేయాలన్నారు. వివిధ పోటీలలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సోలన్ అధ్యక్షత వహించారు.

## వైమానిక రంగంలో ఇంజన్ల నిర్వహణకు ప్రత్యేక బడ్జెట్

### గీతంలో ఇస్రో చైర్ ప్రొఫెసర్ వి.భుజంగరావు

సాగర్‌నగర్ః పరిశ్రమలు, రైల్వేలు, వైమానిక తదితర రంగాలలో యంత్రాల జీవిత కాలం పెరగాలంటే వాటి నిరంతరం నిర్వహనకు కండిషన్ మానిటరింగ్ అవసరమని ఈ దృష్ట్యా భారత పౌర విమానయాన రంగంలో ఇంజన్ల నిర్వహనకు హెల్త్ మానిటరింగ్ ప్రోగ్రం ఫర్ ఎయిర్ క్రాఫ్ట్ పేరిట దాదాపు 400 కోట్ల రూపాయలను కేటాయించనున్నారని భారత రక్షణ పరిశోధన సంస్థ (డిఆర్‌డిఓ) మాజీ డైరక్టర్ జనరల్, ప్రస్తుత ఇస్రో చైర్ ప్రొఫెసర్ వి.భుజంగరావు వెల్లడించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం, కండిషన్ మానిటరింగ్ సొసైటి ఆఫ్ ఇండియా (సిఎమ్ఎస్ఐ) సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ భుజంగరావు ధార్మికోపన్యాసం కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొని ప్రసంగించారు.

ఆటోమొబైల్ రంగంలో స్వదేశీ పరిజ్ఞానంతో ప్రగతి సాధిస్తున్న విధంగానే పౌరవిమానయాన రంగంలో ఇతర దేశాలనుంచి విమానాలను దిగుమతి చేసుకోవడాన్ని తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అయితే స్వదేశీ విమానాల తయారీ సమయంలో కండిషన్ మానిటరింగ్ కు సమ ప్రాధాన్యత ఇవ్వాలన్న సూచనను నీతిఆయోగ్ ఆమోదించిదని ఆయన తెలిపారు.కండిషన్ మానిటరింగ్‌లో కృత్రిమ మేధ, డీప్ లెర్నింగ్ ఏ మేరకు ఉపయోగపడుతుందో తెలిపారు.ఖరగ్ పూర్ ఐఐటి ప్రొఫెసర్ ఏ.ఆర్.మోహంతి కండిషన్ మానిటరింగ్‌కు భవిష్యత్‌లో ప్రాధాన్యత పెరగనున్నదని ముఖ్యంగా పరిశ్రమలలోని యంత్రాల నుంచి ఇంటిలో వినియోగించే గృహోపకరణాల వరుకు పనితీరును రిమోట్ సహయంతో తెలుసుకోవచ్చునన్నారు.కండిషన్ ఆధార మెయింటెనెన్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వివరించారు. గీతం ఇన్‌చార్జి వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రొఫెసర్ భుజంగరావు వంటి రక్షణ రంగ శాస్త్రవేత్తల కారణంగానే దేశ భద్రత విషయంలో ప్రభుత్వం ధైర్యంగా నిలుస్తుందన్నారు. కండిషన్ మానిటరింగ్ సొసైటి ఆఫ్ ఇండియా (సిఎమ్ఎస్ఐ) ఉపాధ్యక్షుడు,



ఎన్.ఎస్.టి.ఎల్ శాస్త్ర వేత్త పి.వి.ఎస్. గణేష్ కుమార్, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ నారాయణరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ప్రధాని మోదీ సభ విజయవంతంగా జరగాలని ప్రత్యేక పూజలు

అన్నవరం.... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో శుక్రవారం విశాఖలో జరిగిన ప్రదాని మోడీ పబ్లిక్ మీటింగ్ నకు ప్రత్తిపాడు నియోజకవర్గ బిజేపి కన్వీనర్ చిలుకూరి రామ్ కుమార్ అద్వర్యం లో భారి సంఖ్యలో కార్యకర్తలు తరలి వేళ్ళారు. అదేవిదంగా ఈ పబ్లిక్ మీటింగ్ విజయవంతం అవ్వాలని కోరుతూ అన్నవరం ట్రస్టుబోర్డు మేంబర్ సింగిలిదేవి సత్తిరాజు.బిజేపి కాకినాడ పార్లమేంటరి కన్వీనర్ తోట వేంకటసర్వారయుడు అన్నవరం సత్యనారయణ స్వామికి ప్రత్యక పూజలు జరిపించారు.అనంతరం వైజగ్ బహిరంగసభకు బయలుదేరి వేళ్ళారు.

## జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లడమే మా లక్ష్యం



ములగాడ: పార్టీ ఆశయాలను సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లడమే ప్రధాన లక్ష్యమని జనసేన నాయకులు అన్నారు ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం జనసేన నాయకులు పి వి సురేష్ పిలా రామక ృష్ణ పోలిశెట్టి సునీతి గాజువాక డిపో వద్ద నుండి కొత్త నక్కవానిపాలెం వరకు జనసేన సైనికులు కార్యకర్తలతో పాదయాత్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి పార్లమెంట్ కమిటీ రీజనల్ కార్యదర్శి కోన తాతారావు మరియు పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి పోలిశెట్టి సత్య పాల్గొని అక్కడ ఏర్పాటు చేసిన పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు దారి పొడుగునా నాయకులకు స్థానిక మహిళలు హారతులు పడుతూ జై జనసేన జై జనసేన అంటూ నినాదాలతో హోరెత్తించారు ఈ పాదయాత్ర 47 లేబర్ జంక్షన్ వద్దకు చేరుకొని పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం కోన తాతారావు మాట్లాడుతూ పార్టీ ఆశయాలను ప్రజలకు వివరిస్తూ జనసేన పార్టీ విజయం సాధించి ఆర్థిక కష్టాల్లో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని మరింత అభివ ృద్ధి చెందేలా శక్తిసామర్థ్యాలు ఉన్న ఏకైక పార్టీ జనసేన పార్టీ అని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయాలకు మీ అందరము కట్టుబడి ఉంటామని అన్నారు అనంతరం జనసేన పార్టీ నాయకులు పి.వి సురేష్ మరియు పిలా రామక ృష్ణ పోలిశెట్టి సునీతి మాట్లాడుతూ స్థానిక సమస్యలపై స్పందిస్తూ స్థానికులకు పరిశ్రమలలో ఉపాధి లేకపోవడంతో చాలా ఇబ్బందులు గురవుతున్నారని పై రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులకె సంస్థలు యాజమాన్యాలు ప్రాధాన్యత ఇస్తున్నాయని అదేవిధంగా రాష్ట్రంలో మహిళలకు 33 శాతం అమలు అయ్యే విధంగా జనసేన పార్టీ క ృషి చేస్తుందని ఈ ప్రాంతంలో వైద్య సదుపాయాలు అంతంత మాత్రమే ఉన్నాయని విద్యార్థులకు విద్య విషయంలో సరైన గుర్తింపు లేదని వీటిపై పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వీటిపై ప్రత్యేకమైన ద ృష్టిని సారించారని రానున్న ఎన్నికల్లో గ్లాస్ గుర్తుకు ఓటు వేసి పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిగా చేయాలని నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అశోక్ యాదవ్ తిప్పల రమణారెడ్డి దేవన్ రాజ్ గంగిరెడ్ల రాజు అప్పలరాజు శ్యామ్ రమేష్ సమ్మిడి శ్రీను మనోజ్ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు.ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యవచనం అమ్మవారికి మూల,మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు.11గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను చల్లపల్లి. ప్రసాద్ శర్మ,కూచిభట్ల. ప్రసాద్.కొంపెల్ల.మూర్తి మరియు వేదపండితులు,అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రసాద్, పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు,ఆలయ సిబ్బంది,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్థ,ప్రసాదాలు అందజేసారు.

## సత్యదేవుని దర్శించిన మాజీ కేంద్ర మంత్రి పనబాక.లక్ష్మి

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని కేంద్ర మాజీ మంత్రి శ్రీమతి పనబాక.లక్ష్మి శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆమెకు ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు ఘన స్వాగి పలికారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీస్సులు అందజేసి శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈవో బండారు.సత్యవతీదేవి,జనసేన నాయకులు బండారు.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు నుంచి భారీ చేరికలు

## వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నేతలు



హైదరాబాద్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు వెల్లువెత్తుతున్నాయి. టీడీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గంలో ఆ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. టీడీపీకి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరందరికీ వైఎస్ జగన్.. కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

మాజీ ఎంపీ మిథున్ రెడ్డి సమక్షంలో చిత్తూరు బీసీ సంక్షేమ సంఘం నేత బులెట్ సురేష్, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ మాపక్షి మోహన్, మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్, టీడీపీ కార్పొరేటర్లు నవీన ఇందు, శ్రీకాంత్, సహదేవన్, చంద్రయ్య, డేవిడ్, ముత్తయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వేలంగాని, ఎంపీటీసీ రాధమ్మ, ఇండిపెండెంట్ కార్పొరేటర్ లతా శ్రీధర్ తదితరులు పార్టీలో చేరారు.



మరోవైపు మంగళగిరికి చెందిన పలువురు నేతలు కూడా శుక్రవారం వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరినవారిలో మంగళగిరి కౌన్సిలర్ ఉడత శ్రీను, మునగపాటి వెంకటేశ్వరరావు, వంగర శంకుతల, బి.నరసింహారావు, షేక్ అక్రమ్, ఎం.బాబురావు, డీ.శ్రీనివాస్, కె.లక్ష్మణ్ రావు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలు తప్ప చేసిందేమీ లేదు

### ప్రత్యేక హోదా భరోసా యాత్రలో భాగంగా పిసిసి.చీఫ్ రఘువీరా వ్యాఖ్యలు

అన్నవరం: తూ.గో.జిల్లా ఆంధ్రప్రదేశ్ పిసిసి.చీఫ్ రఘువీరారెడ్డి, మాజీ కేంద్రమంత్రి పళ్ళంరాజు,మాజీ టిటిడి ఛైర్మన్ కనుమూరి. బాపిరాజు ఇతర కాంగ్రెస్ నాయకులతో కూడిన ప్రత్యేకహోదా భరోసాయాత్ర శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా అన్నవరం చేరుకుంది. పదకొండురోజుల యాత్రలో భాగంగా అన్నవరం వచ్చిన కాంగ్రెస్ నాయకులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు.సత్యదేవుని తొలిపావంచాల వద్ద కొబ్బరికాయ కొట్టి స్వామిని ప్రార్థించిన అనంతరం విలేఖరులతో మాట్లాడారు. శుక్రవారం ప్రధాని మోడీ విశాఖ బహిరంగసభ సందర్భంగా తాము శాంతియుతంగా నిర్వహించే ప్రత్యేక హోదా భరోసా బస్సుయాత్ర కు అనుమతి ఇవ్వకపోవడం దురద ృష్టకరమని, ప్రధాని పిరికిపంద అని ఆయన సభ జరిగితే ఇతర పార్టీల కార్యక్రమాలకు అనుమతి ఉండకూడదా అని ప్రశ్నించారు. సైనికుల పోరాట పటిమ,వారి ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడుతుంటే ప్రచారం కోసం బిజెపి వాడుకుంటోందని ఇది చాలా హేయమైన చర్య అని,రాష్ట్రానికి ప్రత్యేక హోదా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీతోనే సాధ్యం అని , బహుళార్థక సాధక పోలవరం ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిర్మాణమునకు కేంద్రప్రభుత్వ నిధులు నుంచి జరగాలి అలాంటిది ఈ ప్రభుత్వ హయాంలో మరో 50 ఏళ్లు గడిచిన పూర్తి కాదంటూ ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వస్తే రెండేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని తెలిపారు.నరేంద్ర మోదీ ద్రోహి అని తన హోదాను మరిచి ప్రవర్తిస్తున్నారని, రైల్వే జోన్ ను నిర్వీర్యం చేశారు అని,మోడీ రాక సందర్భంగా తమ పార్టీ నల్ల బ్యాడ్జీలతో రాష్ట్రములో నిరసనలు తెలుపుతుంది అని,కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల లిస్టు ఈనెల 10వ తేదీ నాటికి సిద్ధం అవుతాయని తెలిపారు.ఇక్కడ తెలుగుదేశం ప్రభుత్వం అక్కడ కేంద్ర ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలు తప్ప అభివ ృద్ధి చేసిందేమీ లేదు అని వీటిపై శ్వేతపత్రం విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు.

ఏపీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక హోదా భరోసా ప్రజాయాత్ర ఈరోజు కాకినాడ నుంచి తుని పాయకరావుపేట మీదుగా విశాఖ వెళుతుందని, అన్ని జిల్లాల్లోనూ తన యాత్రకు సానుకూలత లభిస్తుందని తెలిపారు. ఈ నెల 3వ తేదీన శ్రీకాకుళం జిల్లాలో యాత్ర ముగింపు సందర్భంగా బహిరంగ సభ జరుగుతుందని పి.సి.సి.చీఫ్ రఘువీరారెడ్డి తెలిపారు.








శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం శాసనమండలి
ఉపాధ్యాయ నియోజకవర్గ ఆచార్య, అధ్యాపక, ఉపాధ్యాయులకు విజ్ఞప్తి
UTF, STU, SCSTUS, APMSTF, APREITA
బలపరిచిన APTF అభ్యర్థి
శ్రీ పాకలపాటి రఘువర్మ గారికి
1
మీ మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి
శాసనమండలి సభ్యునిగా గెలిపించ ప్రార్థన
ఎన్నికల తేది :
22-3-2019 శుక్రవారం
APTF

గమనిక: నేడు 02-03-2019న ఉదయం 9 గం.లకు జి.వి.ఎం.సి. గాంధీ విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ఊరేగింపుగా వెళ్ళి, నామినేషన్ దాఖలు చేస్తామని, అనంతరం పోలీస్ బ్యారెక్స్ వద్ద గల వైశాఖి జల ఉద్యానవనంలో సమావేశం జరుగుతుందని, మూడు జిల్లాల్లో గల ఉపాధ్యాయ, అధ్యాపక మిత్రులు హాజరు కావాలని కోరుతున్నాను.


### అలుపెరుగని పోరాటయోధుడు

# ఆడారి నామినేషన్ దాఖలు

- ప్రతీ టీచర్‌కి వైద్యం, క్యాంటిన్ సదుపాయం కోసం కృషి
- మేనిఫెస్టోను రూ. 100 బాండు పేపర్‌పై ఇచ్చా



విశాఖపట్నం: ఉత్తరాంధ్రా టీచర్లకు మహర్దశ కల్పిస్తానని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల నియోజకవర్గం శాసన మండలి అభ్యర్థి ఆడారి కిషోర్ కుమార్ ప్రకటించారు. శుక్రవారం ఉదయం విశాఖ జిల్లా కలెక్టర్‌కు ఎన్నికల నామినేషన్ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఉపాధ్యాయ వర్గాలు పెట్టుకున్న నమ్మకాన్ని సంపూర్ణంగా నెరవేరుస్తానని తెలిపారు. తానిచ్చిన హామీలను రూ.100 బాండు పేపర్ పై ప్రకటించి ఎన్నికల కమిషన్‌కు ఒక ప్రతిని, మరొక ప్రతిని జిల్లా కలెక్టర్ - ఎన్నికల రిటర్నింగ్ అధికారికి కూడా అందించినట్టు తెలిపారు. లాంగ్వేజ్ పండిట్‌ల అప్ గ్రేడ్ కోసం కృషి చేస్తానని, జిల్లా పరిషత్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూళ్లలో ప్లస్-2 ను ప్రవేశ పెట్టేవిధంగా కృషి చేస్తానన్నారు. తద్వారా అక్కడ పనిచేసే టీచర్లకు పదోన్నతులు లభిస్తాయన్నారు. ప్రతీ ఒక్కరికీ వైద్య సదుపాయం, జిల్లా కేంద్రాల్లో క్యాంటిన్ సదుపాయం, ఆర్థిక వెసులుబాటు, ప్రోత్సాహం కొరకు మ్యూట్యువల్ ఎయిడెడ్ సొసైటీ ద్వారా సహకారం అందించే ఏర్పాటు చేస్తానన్నారు.

విద్యార్థి దశ నుంచి వివిధ ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటున్న ఈ అలుపెరుగని పోరాటయోధుడు ఆడారి కిషోర్ కుమార్‌కు ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938 ) మార్పు బాలక ృష్ణమ్మ సంఘం, బహుజన టీచర్స్ సంఘం, పీఆర్టీయూ, పిఈటీల సంఘం, పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటిఐ, ఆంధ్రా యూనివర్సిటీ టీచర్ల సంఘం, మోడల్ స్కూల్స్ టీచర్ల సంఘం, ప్రయివేట్, ట్రైబల్ వెల్ఫేర్ టీచర్ల సంఘం, తదితర అత్యధిక సభ్యులు కల్గిన ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ప్రకటించాయి. రానున్న కలలంలో మరికొందరు ప్రకటించే అవకాశం ఉంది. నగరంలోని గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ (జివిఎంసి) కార్యాలయం ఎదురుగా గల గాంధీ విగ్రహం నుంచి జిల్లా కలెక్టరేట్ వరకూ భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ఉపాధ్యాయ సంఘాలకు చెందిన కళాశాలలు, ఉన్నత పాఠశాలలు, విశ్వ విద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.



మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ రీజినల్ చైర్మన్‌గా పదవి ఇప్పించినందుకు కృతజ్ఞతగా శుక్రవారం ఉదయం ప్రభుత్వ విప్, ఆమదాలవలస శాసనసభ్యుడు మరియు అరుకు పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ అయిన కూన రవికుమార్‌ను మహిళా అభివ ృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ రీజినల్ చైర్మన్ అయిన బగాది సుశీల మరియు వెంకట రమణ మూర్తి మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మెల్సీగా గెలిపించండి

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తా
## ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మ



విశాఖపట్నంః రానున్న ఎన్నికల్లో ఉపాధ్యాయ నియోజకవర్గానికి శాసన మండలి సభ్యునిగా తాను నామినేషన్ వేస్తున్నట్లు ఏఎపీటీఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ పేర్కొన్నారు.

యుటిఎఫ్, ఎస్‌టియు, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, ఏపీ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఏపీఆర్ఈఐటీఏ మయిరియు ఇతర అధ్యాపక సంఘాలు తనకు మద్దతునిస్తున్నట్లు తెలిపారు.

వీరి మద్దతుతో తాను శాసనమండలి సభ్యునిగా గెలుపొందుతానని ధీమా వ్యక్తం చేశారు. నేటి ఉదయం 9 గంటలకు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నుండి కలెక్టర్ కార్యాలయవరకు ఊరేగింపుగా బయలుదేరి నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నట్లు వివరించారు.

అనంతరం పోలీసు బ్యారెక్స్ వద్ద గల వైశాఖి జల ఉద్యానవనంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి మూడు జిల్లాలలోగల ఉపాధ్యాయ, అధ్యాపక మిత్రులంతా హాజరు కావాలని కోరారు.








### విశాఖ దక్షిణ నియోజకవర్గం 31వ వార్డులో

# రావాలి జగన్.. కావాలి జగన్..

**డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి**

విశాఖ దక్షిణ నియోజకవర్గం 31వ వార్డులో రావాలి జగన్.. కావాలి జగన్.. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి హాజరై గడపగడపకూ వెళ్లి జగనన్న నవరత్నాలపై పూర్తి అవగాహన తెలియజేశారు. అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com